మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగుళాంబ గద్వాల / నారాయణపేట





తేమ శాతాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ విజయేందిర బోయి

# నిర్ణీత తేమశాతం ఉండేలా చూసుకోవాలి

**కలెక్టర్ విజయేందిర బోయి - మిడ్జిల్‌లో సీసీఐ కొనుగోల కేంద్రం తనిఖీ**


**మహబూబ్‌నగర్ బ్యూరో, మిడ్జిల్, నవంబర్ 4,ప్రభాతవార్త:** పత్తి రైతులు పత్తిని ఆరబెట్టుకుని నిర్ణీత తేమశాతం ఉండేలా చూసుకోవాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి సూచించారు. మంగళవారం ఆమె మిడ్జిల్ మండలం రాణిపేట గ్రామంలో ఎంఎస్ పద్మనాభ కాటన్ ఇండస్ట్రీస్ సిసిఐ ద్వారా ఏర్పాటుచేసిన పత్తి కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. సరైన తేమ శాతం 8 నుండి 12 మధ్య వచ్చిన వెంటనే సి సి ఐ అధికారులు పత్తిని కొనుగోలు చేయాలని కోరారు..పత్తిని ఓవర్ లోడ్ లేకుండా కొనుగోలు కేంద్రానికి తీసుకురావాలని అన్నార. మంచు కురుస్తున్నందున పత్తిని ఆరబెట్టుకొని పూర్తిగా ఎండిన తర్వాతే కొనుగోలు కేంద్రాలను తీసుకురావాలని రైతులకు విజ్ఞప్తి చేశారు.రైతులతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. కలెక్టర్ వెంట తహశీల్దార్ పులి రాజు ఉన్నారు.

**చర్చనీయాంశంగా డీసీసీ అధ్యక్ష ఎన్నిక**

**మధుసూదన్‌రెడ్డి, జీవన్ రెడ్డి మధ్యలో సంజీవ్ ముదిరాజ్**

**త్రిముఖ పోటీ ఉండనుందా ?**

జిఎంఆర్



ఎంజెఆర్



**డిసిసి అధ్యక్ష పీఠం**

# ఎవరికి?

### ఆ ఇద్దరి మధ్యే..

మహబూబ్నగర్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్ష పదవి పగ్గాలు వాళ్ళిద్దరిలో ఎవరికైనా ఒకరికి పక్క దక్కుతాయని సగటు కాంగ్రెస్ నాయకుడు చెప్పుకుంటున్న మాట.

డిసిసి అధ్యక్ష పదవి జనరల్ వస్తే ప్రస్తుత అధ్యక్షుడిగా కొనసాగుతున్న దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి లేదంటే టీటీడీ బోర్డు మాజీ సభ్యుడు మన్నే జీవన్ రెడ్డి అవుతారు అనేది స్థానికంగా చర్చించుకుంటున్నారు. అయితే బీసీకి డిసిసి అధ్యక్ష పదవి రిజర్వ్ అయితే కాంగ్రెస్ సీనియర్ నాయకుడు టీ పిసిసి ప్రధాన కార్యదర్శి సంజీవ్ ముదిరాజ్ కే కేటాయిస్తారని మరో వైపు ఊహాగానాలు వినిపిస్తున్నాయ. మహబూబ్నగర్ జిల్లా మూడు నియోజకవర్గాల పై పట్టు సాధించి నాయకులను కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగి డిసిసి అధ్యక్ష పదవిని సమర్థవంతంగా నిర్వహించే నాయకుడు ఎవరు అని తేలాలంటే మరికొన్ని రోజులు వేచి చూడాల్సిందే..

**మహబూబ్‌నగర్ బ్యూరో నవంబర్ 4 ప్రభాతవార్త:** మహబూబ్నగర్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్ష పదవి ఎన్నికపై సర్వత్ర చర్చనీయాంశం అయింది.. ఇప్పటికే ఏఐసీసీ అబ్జర్వర్లు జిల్లాలో పర్యటించి సర్వే చేయడం అభ్యంతరాలు, దరఖాస్తులను స్వీకరించడం జరిగింది. ఈ క్రమంలో ప్రస్తుత డిసిసి అధ్యక్షుడు దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి, టిటిడి బోర్డు మాజీ సభ్యుడు మాజీ సభ్యుడు మన్నే జీవన్ రెడ్డి పేర్లు తెరపైకి వచ్చినట్లు సమాచారం. మన్నే జీవన్ రెడ్డికి సీఎం రేవంత్ రెడ్డి సైతం హామీ ఇచ్చారనే సంకేతాలు బలంగా ఉన్నాయని కాంగ్రెస్ సీనియర్ నాయకులు బాహాటంగానే చర్చించుకుంటున్నారు. గతంలో ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేసి ఓటమిపాలైన సంగతి తెలిసిందే.

అంతకుముందు జీవన్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీలో ఉన్నప్పుడు శాసన సభ్యుడిగా బరిలో ఉంటారు అనే చర్చ పెద్ద ఎత్తున కొనసాగింది. మహబూబ్నగర్ ఎంపీ టికెట్ ఇస్తారు అని కూడా పెద్ద ఎత్తున ప్రచారం సాగింది. తదనంతరం జరిగిన రాజకీయ పరిణామాల మధ్య జీవన్ రెడ్డి రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన విషయం తెలిసిందే. ఇటీవల జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లోను మహబూబ్నగర్ ఎంపీ స్థానం నుంచి కాంగ్రెస్ పార్టీ తరఫున మన్నేజీవన్ రెడ్డికి టికెట్ కేటాయిస్తారని ఊహాగానాలు, చర్చలు కూడా పెద్ద ఎత్తున వినిపించాయి. అయితే అధిష్టానం నిర్ణయం మేరకు ఎంపీ టికెట్టు చల్లా వంశీ రెడ్డికి కేటాయించడంతో మా అన్నయ్య జీవన్ రెడ్డి కూడా అందుకు ఒకే చెప్పిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం డిసిసి అధ్యక్ష పదవి ఎన్నికకు సంబంధించి ప్రక్రియ కొనసాగుతున్న నేపథ్యంలో మన్నే జీవన్ రెడ్డి పేరు మరోసారి తనపైకి వచ్చింది.

### మహబూబ్‌నగర్ పై జీవన్ రెడ్డి ఫోకస్..

మహబూబ్నగర్ జిల్లా నవాబుపేట మండలం గురుకుంట గ్రామానికి చెందిన యువ పారిశ్రామికవేత్త మన్నే జీవన్ రెడ్డి 2001లో తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు సభ్యుడిగా ప్రమాణస్వీకారం చేశారు. తదనంతరం రాజకీయాల్లోనూ క్రియాశీలకంగా వ్యవహరిస్తూ వచ్చారు. మహబూబ్నగర్ నియోజకవర్గంపై మన్నే జీవన్ రెడ్డి ఫోకస్ పెంచారు. స్థానికంగా మహబూబ్నగర్ లోనే నిత్యం నాయకులకు ప్రజలకు అందుబాటులో ఉండేలా ప్రత్యేక కార్యచరణ రూపొందించుకున్నట్లు సమాచారం. ఎన్నికలు డిసిసిబి అధ్యక్ష పదవి లాంటి వాటితో సంబంధం లేకుండా వారంలో నాలుగైదు రోజులు స్థానికంగానే ఉంటూ సమస్యలు , ప్రజల ఇబ్బందులు తెలుసుకుంటూ వాటి పరిష్కారం దిశగా ముందుకు అడుగులు వేసున్నారు. నాయకులు, కార్యకర్త లకు నిత్యం అందుబాటులో ఉండేలా ప్లాన్ చేసుకుంటున్నారు.

# నాకు వేరే వ్యాపకాలు లేవు..

**నన్ను నమ్మిన ప్రజల కోసమే నా ధ్యాసంతా**

- రూ.603కోట్లతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు
- మహబూబ్‌నగర్‌ను నెంబర్ వన్ చేయడమే నా లక్ష్యం
- నాది రాజకీయ బ్యాక్‌గ్రౌండ్ కాదు..
- కేంద్రం,రాష్ట్రం కలిస్తేనే అభివృద్ధి
- మీడియా సమావేశంలో ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి

4



మాట్లాడుతున్న ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి

### ధన్వాడలో భారీవర్షం

- ఈదురుగాలులకు వరి, పత్తి పంటలకు తీవ్ర నష్టం
- ఆదుకోవాలని రైతుల వేడుకోలు

2



### బస్సులు ఆపండి..

రోడ్డుపై బైఠాయించి పర్దీపురం విద్యార్థుల నిరసన

2



సంజయ్ కుమార్ శ్రీవాస్తవకు వినతిపత్రం అందజేస్తున్న మంత్రి శ్రీహరి

# చిరకాల స్వప్నం సాకారం

- ఉట్కూర్ రైల్వే స్టేషన్ త్వరలోనే క్రాసింగ్ స్టేషన్‌గా అప్‌గ్రేడ్
- మంత్రి వాకిటి శ్రీహరి వెల్లడి

**ఊట్కూర్, నవంబరు 4 ప్రభాతవార్త :** ఉట్కూర్‌ను క్రాసింగ్ స్టేషన్‌గా అప్‌గ్రేడ్ చేయడం స్థానిక ప్రజల చిరకాల ఆకాంక్షగా ఉందని మంత్రి వాకిటి శ్రీహరి తెలిపారు. మంగళవారం ఆయన దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాస్తవను రైల్వే నిలయంలో కలిశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మక్తల్-నారాయణపేట-వికారాబాద్ ప్రాంతాలతో పాటు అనేక గ్రామాల ప్రజలకు వికారాబాద్-కృష్ణా కొత్త రైల్వే లైన్ ప్రాజెక్టు ఎంతో ఉపయోగకరమని చెప్పారు. ఈ ప్రాజెక్టుకు సంబంధించి భూసేకరణ కోసం రాష్ట్ర మంత్రివర్గం ఇప్పటికే రూ.438 కోట్లు కేటాయించిందని గుర్తు చేశారు.122 కి.మీ పొడవు గల ఈ రైల్వే లైన్ కృష్ణా-మక్తల్-నారాయణపేట-దామరగిద్ద-బలంపేట-దౌల్తాబాద్-కొడంగల్-పరిగి-వికారాబాద్ అలైన్‌మెంట్‌లో ఉట్కూర్ స్టేషన్లలో ఒకటిగా గుర్తించబడిందని తెలిపారు. దీనిని క్రాసింగ్ స్టేషన్‌గా అప్‌గ్రేడ్ చేయడం వల్ల 30 గ్రామాల దాదాపు 60 వేల మంది ప్రజలకు రాకపోకల సౌకర్యం కలుగుతుందని వివరించారు.ఈ అంశంపై దక్షిణ మధ్య రైల్వే జీఎం సంజయ్ కుమార్ శ్రీవాస్తవ సానుకూలంగా స్పందించి త్వరలోనే ఉట్కూర్ స్టేషన్‌ను క్రాసింగ్ స్టేషన్‌గా అప్‌గ్రేడ్ చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో దక్షిణ మధ్య రైల్వే డిప్యూటీ జీఎం కోట్ల ఉదయ్‌నాథ్, రైల్వే సెక్రటరీ శ్రీనివాస్, ఉట్కూర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యజ్ఞేశ్వర్ రెడ్డి, శివ తదితరులు పాల్గొన్నారు.

### చెంచు కుటుంబాలకు

# సంక్షేమ పథకాలు

- 16 హ్యాబిటేషన్ లలో 481 కుటుంబాలకు పథకం వర్తింపజేయాలి
- పీఎం జన్‌మన్ కింద అమలు చేయాలి
- కలెక్టర్ విజయేందిర బోయి ఆదేశం



సమీక్షలో మాట్లాడుతున్న కలెక్టర్ విజయేందిర బోయి ఆదేశం

4



నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని ప్రధాన రహదారిపై భారీగా చేరిన వర్షపు నీరు

### కందనూలు

# జలమయం

నాగర్‌కర్నూల్ జిల్లాకేంద్రంతో పాటునాగర్‌కర్నూల్ మండల పరిధిలోని చుట్టు పక్కల గ్రామాల్లో మంగళవారం మధ్యాహ్నం అకాల వర్షం కురవ డంతో ప్రధాన రహదారిపైఎక్కడి వాహనాలు అక్కడే వరద కారణం గా దాదాపు 3గంటల పాటు ఎక్కడి వాహనాలు అక్కడే నిలిచిపో యాయి.ఇది ఇలా ఉండగా ఆరుగాలం రైతులు కష్టపడి పండించిన వరి,పత్తి తదితర పంటలు విక్రయానికి సిద్ధంగా ఉండగా అకాల వర్షంకారణంగా వారి కష్టం నీటిపాలైందని రైతులుబోరున విలపించారు. ప్రభుత్వపరంగా రైతులను ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, నవంబర్ 4 ప్రభాతవార్త

# నిధుల మంజూరుపై హర్షం

- పాలిటెక్నిక్ వసతి గృహ నిర్మాణాలకు తెలంగాణ సర్కార్ రూ .13.15 కోట్లు మంజూరు
- ఎమ్మెల్యేకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన మార్కెట్ యార్డ్ చైర్మన్ బండారు శ్రీనివాస్ గౌడ్



ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలుపుతున్న శ్రీనివాస్‌గౌడ్

**వనపర్తి, నవంబరు 4 ప్రభాతవార్త:** ఎమ్మెల్యే మేఘారెడ్డి ప్రత్యేక చొరవతో పాలిటెక్నిక్ వసతి గృహ నిర్మాణాలకు (హైయ్యర్ ఎడ్యు కేషనల్ డిపార్ట్మెంట్ నుంచి) తెలంగాణ సర్కార్ రూ.13.15 కోట్లు మంజూరు చేయడంపై మార్కెట్ యార్డ్ చైర్మన్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డికి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ మాట్లాడారు..విద్యాపర్తిగా పేరెన్నిక గన్న వనపర్తి పట్టణంలోని పాలి టెక్నిక్ కళాశాలకు సంబంధించి బాలుర, బాలికల వసతి గృహాల నిర్మాణాలకు రాష్ట్ర కాంగ్రెస్ సర్కార్ రూ. 13.15 కోట్లు మంజూరు చేసినట్లు చేసిందని తెలంగాణ రాష్ట్రంలో విద్యాభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించిన రేవంత్ సర్కార్ ఇప్పటికే విద్యార్థులకు కాస్మెటిక్స్ చార్జీలు పెంచి ఇవ్వడంతో పాటు, ప్రతి విద్యాలయానికి కావలసిన అన్ని రకాల సదుపాయాలను అందిస్తుందని అన్నారు. ఈ క్రమంలో వనపర్తి పాలిటెక్నిక్ కళాశాల వెనక భాగంలో గల వసతి గృహానికి సంబంధించి బాలుర, బాలికల నూతన వసతి గృహాల నిర్మాణాలకు నేడు నిధులు మంజూరు చేసిందని తెలిపారు. ఈ నిధుల మంజూరుకి సహకరించిన ఇంచార్జ్ మంత్రి దామోదర్ రాజనర్సింహ, జిల్లా మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరి, నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డా.మల్లు రవికి ఎమ్మెల్యే ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

### భర్తను హత్య చేసి..
### శవాన్ని ప్రాజెక్టులో పడేసి..

- ప్రియుడితో కలిసి భర్తను ఘాతుకానికి పాల్పడిన భార్య
- 72 గంటల్లోనే కేసు ఛేదించిన వనపర్తి సిఐ బృందం
- దర్యాప్తుతో వెలుగులోకి సంచలన నిజాలు

4



# బాల్య వివాహాలు చేస్తే కఠిన చర్యలు

- అమ్మాయిలకు 18 సంవత్సరాలు నిండకుండా పెళ్లి చేయడం నేరం
- వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి





బాలల పరిరక్షణ కమిటీలో మాట్లాడుతున్న కలెక్టర్, హాజరైన అధికారులు

**వనపర్తి, నవంబరు4 ప్రభాతవార్త:** బాల్యవివాహాల నిరోధక చట్టం 2006 ప్రకారం అమ్మాయిలకు 18 సంవత్సరాలు నిండకుండా పెళ్లి చేయడం నేరమని,వాటిని నివారించే బాధ్యత సమాజంలో ప్రతి ఒక్కరిపై ఉందని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కొత్తకోట మండల పరిధిలోని పాలెం గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన గ్రామ స్థాయి బాలల పరిరక్షణ కమిటీ సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బాల్యవివాహాలను నిర్మూలించడం ప్రతి పౌరుడి బాధ్యత అన్నారు. బాల్యవివాహాల నిరోధక చట్టం 2006 ప్రకారం అమ్మాయిలకు 18 సంవత్సరాలు నిండకుండా పెళ్లి చేయడం నేరమని చెప్పారు. బాల్య వివాహాల చట్టం ప్రకారం బాల్య వివాహాలను చేస్తే తల్లిదండ్రుల పైనే కాకుండా వివా హానికి హాజరైన వారు, ప్రోత్సహించిన వారు కూడా శిక్షార్హులని తెలియజేశారు. బాల్య వివాహాలకు సంబంధించిన సమాచారం తెలిసి అధికారులకు తెలియజేయకపోవడం కూడా తప్పేనని అన్నారు. గ్రామస్థాయిలో బాల్య వివాహాలను కట్టడిచేయడంలో ఆశావర్కర్లు, అంగన్‌వాడి టీచర్ల పాత్ర కీలకమని కలెక్టర్ తెలిపారు.ఎక్కడైనా బాల్య వివాహాలు జరుగుతున్నట్లు,గాని చిన్నా రుల పైన వేధింపులు గాని సమాచారం తెలిస్తే 1098 టోల్ ఫ్రీ హెల్ప్ లైన్ నెంబర్ కు కాల్ చేసి సమాచారం తెలియజేయాలని సూచించారు. పాలెం గ్రామంలో గత రెండేళ్లుగా ఒక్క బాల్య వివాహం కేసుకూడా నమోదు కాలేదని ఇది అభినందనీయమని కలెక్టర్ తెలిపారు. బాల్య వివా హాలను ప్రోత్సహించిన వారిలో ఉద్యోగులు ఉంటే వారి ఉద్యోగాలను కోల్పోవడం జరుగుతుందని చెప్పారు. అమ్మాయిలను బాగా చదువుకోనిస్తే జీవితంలో ఉన్నత స్థాయిలో స్థిరపడడానికి అవకాశం ఉంటుందని చెప్పారు.పాలెం ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని గత సంవత్సరం జిల్లాలోని అత్యుత్తమ మార్కులు కనబరిచిందనిఅలాంటి అమ్మాయిలను ప్రోత్సహిస్తే పదిమందికి ఆదర్శంగా నిలుస్తారని చెప్పారు.అలాకాకుండా బాల్య వివాహాలుచేస్తే జీవితంలో ఎత్తుకు ఎదగలేరని, అంతేకాకుండా ఆరోగ్య సమస్యలు కూడా వస్తా యని కలెక్టర్ తెలిపారు. సమావేశంలో డిపిఓ తరుణ్ చక్రవర్తి, జిల్లా సంక్షేమశాఖ అధికారిని సుధారాణి,డిసిపిఓ రాంబాబు, కొత్తకోట తహసీ ల్దార్ వెంకటేశ్వర్లు, ఎంపీడీవో వినీత్, గ్రామస్తులు పాల్గొన్నారు.

వార్త

విలేకరులు కావలెను

ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో విలేకరులుగా పనిచేసేందుకు అభ్యర్థుల నుంచి దరఖాస్తులు కోరుతున్నాము. ఆసక్తి గల అభ్యర్థులు తమ యొక్క బయోడేట సమర్పించగలరు.

ఈ క్రింది డేట్ లైన్‌లకు అభ్యర్థులు కావలెను

నారాయణపేట జిల్లా :
- నారాయణపేట రూరల్
- మరికల్
- కోస్గి

వనపర్తి జిల్లా :
- రేవల్లి, గోపాల్ పేట
- పెద్దమందడి,మదనాపురం
- కొత్తకోట,పానుగల్

ఫోన్ నెంబరు : 9441615424, 9866340034

## గ్రామ రైతులకు యువకుడి దాతృత్వం

**250 మంది రైతులకు టార్పాలిన్ కవర్ల అందజేత**

**మహబూబ్‌నగర్, నవంబరు 4 ప్రభాతవార్త :** మండల పరిధిలోని చెన్న రెడ్డిపల్లి గ్రామ రైతులకు అకాల వర్షాల కారణంగా ధాన్యం తడవకూడదని గ్రామ యువకుడు బడుగుల రవి గ్రామస్తుల కోసం తన వంతు సహాయ సహకారాలు అందిస్తూ గ్రామ సేవలో ముందుంటూ గ్రామానికి తన వంతు సహాయంగా సేవ చేస్తున్నాడు. మంగళవారం గ్రామంలోని 250 మంది రైతులకు దాదాపు 6 లక్షల 50 వేల విలువగల టార్పాలిన్ కవర్లను పార్టీలకతీతంగా ప్రతి రైతుకుటుంబానికి గ్రామ రైతులకు వితరణ చేశాడు. ఈ సందర్భంగా గ్రామస్తులు బడుగుల రవికి కృతజ్ఞతలు తెలియజేశారు. సుదూర ప్రాంతం నుంచి డీసీఎంలో టార్పాలిన్ కవర్లను గ్రామానికి తరలించి, అతని స్నేహితుల సహకారంతో గ్రామ సేవలో సొంత నిధులతో గ్రామానికి తన వంతు సహాయం చేస్తున్నాడని గ్రామానికి గతంలో కూడా చాలా సేవా కార్యక్రమాలు నిర్వహించారని ఇలాంటి యువకులు గ్రామానికి సేవ చేయడం హర్షణీయమని బడుగుల రావికి గ్రామస్తుల అందరి సహకారం ఖచ్చితంగా ఉంటుందని ఈ సందర్భంగా వారు తెలిపారు. కార్యక్రమంలో గ్రామస్తులు రైతులు యువకులు పాల్గొన్నారు.



రైతులకు టార్పాలిన్ కవర్లు అందజేసిన దృశ్యం

## రైతుల జీవితాలతో కేంద్రం ఆటలు

**మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బండి వేణుగోపాల్**

**నారాయణ పేట, నవంబరు 4 ప్రభాతవార్త :** నారాయణ పేట జిల్లాలో ఒకపక్క అకాల వర్షాలతో తీవ్రంగా నష్టపోయిన రైతుల పరిస్థితిని కేంద్ర ప్రభుత్వం పట్టించుకోకుండా పెట్టుబడిదారులకు అనుకూలంగా వ్యవహరిస్తోందని వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బండి వేణుగోపాల్ తీవ్రంగా విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం సీసీఐ నిబంధనలతో పత్తి రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. మొదట ఎకరానికి 12 క్వింటాళ్ల పరిమితి విధించి ఇప్పుడు ఒక్కసారిగా 7 క్వింటాళ్లకు తగ్గించడం తేమశాతం 8-12 గా నిర్ణయించడం రైతులకు గోస పెడుతోందన్నారు. ఎడతెరిపి లేని వర్షాల వల్ల పత్తిలో తేమశాతం అధికమై సీసీఐ కేంద్రాల్లో విక్రయం అసాధ్యమవడంతో రైతులు కనీస మద్దతు ధర కూడా పొందలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దేశానికి అన్నం పెట్టే రైతులు అప్పుల బారిన పడి ప్రాణాలు తీసుకుంటున్న ఈ దౌర్భాగ్య పరిస్థితికి కేంద్ర విధానాలే కారణం అని ఆరోపించారు. స్వామినాథన్ కమిషన్ సిఫార్సులు అమలు చేసి, ఉత్పత్తి ఖర్చుకు 50 అదనంగా చేర్చిన మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించినప్పుడే వికసిత్ భారత్ సాధ్యమని అన్నారు. జిన్నింగ్ మిల్లర్లు నవంబర్ 6 నుంచి కొనుగోళ్లు నిలిపివేస్తున్నామని ప్రకటించడం రైతుల గాయంపై కారం చల్లినట్టేనని కేంద్రం ముందుచూపు లేకుండా రైతులను మానసికంగా కుంగదీస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణం జోక్యం చేసుకుని ప్రతి పత్తి రైతుని ఆదుకోవాలని బండి వేణుగోపాల్ డిమాండ్ చేశారు.

## విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందజేత

**దేవరకద్ర, నవంబరు 4 ప్రభాతవార్త:** తెలంగాణ శాటిలైట్ ఛానల్ విద్యా ఛానల్ టి శాట్ పేరుతో రెండు ఛానల్‌ను నడుపుతుంది. టీ శాట్, విద్య టీ శాట్ నిపుణ. తెలంగాణ నైపుణ్యాలు విద్యా, శిక్షణ నెట్వర్క్ కింద తెలంగాణ ప్రభుత్వం ఈ విద్యా ఛానల్‌లను దూరవిద్య మానవ వనరుల అభివృద్ధి, టీఎస్ జిహెచ్ఎంఏ రాష్ట్రవ్యాప్తంగా రెండు సంయుక్తంగా నిర్వహిం చారు. అందులో భాగంగా విద్యా ర్థులకు వ్యాసరచన, వక్తృత్వం, టాలెంట్ టెస్ట్ నిర్వహించారు.రాష్ట్రవ్యాప్తంగా మూడుబహుమతులను దేవరకద్ర మండలం గూరకొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు గెలుపొందారు. టాలెంట్ టెస్ట్‌లో పవిత్ర, వ్యాసరచన పోటీలో కే.రాజేశ్వరి, వక్తృత్వంలో కె.శివాని లు దేవరకద్ర మండలం, గురకొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు గెలుపొందారు. ఈ సందర్భంగా వ్యాసరచన, వక్తృత్వం, టాలెంట్ టెస్టులో గెలుపొందిన విద్యార్థులకు దేవరకద్ర ఎంఈఓ బలరాం, జిల్లా పరిషత్ గూర కొండ ప్రధానోపాధ్యాయులు సోమనాథ్, గోపన్ పల్లి జిల్లా పరిషత్ ప్రధానోపాధ్యాయులు అబ్దుల్ హక్, బాయ్స్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. ముమ్మందు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షిస్తూ, విద్యార్థులు మీరు మీ పాఠశాలకు, మీ తల్లిదండ్రులకు,మంచి పేరు తీసుకురావాలని ఎంఈఓ బలరాం, కాంప్లెక్స్ హెచ్ఎంలు, ఉపాధ్యాయులు, విద్యార్థులకు కోరారు.



విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందజేస్తున్న దృశ్యం

## అమ్మాయిలు వ్యక్తిగత పరిశుభ్రత పట్ల జాగ్రత్తలు తీసుకోవాలి

**ఉప్పునుంతల, నవంబరు 4 ప్రభాతవార్త :** అమ్మాయిలు వ్యక్తిగత పరిశుభ్రత పట్ల చాలా జాగ్రత్తలు పాటించాలని వైద్య అధికారిని రమ్య సూచిస్తూ పలు సలహాలు సూచనలు అందించారు. మంగళవారం మండల కేంద్రమైన ఉప్పునుంతల పిఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కస్తూర్బా గాంధీ విద్యాలయంలో మానవత ఫౌండేషన్, మర్యాద ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో సంయుక్తంగా నిర్వహించిన శిబిరంలో విద్యార్థినిలు ప్రతినెలా ఎదుర్కొంటున్న సమస్యల పట్ల ఆమె వారికి అవగాహన కల్పిస్తూ వ్యక్తిగత పరిశుభ్రత పట్ల అవగాహన కల్పించారు. మర్యాద పౌండేషన్, మానవతా ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో పలు కిట్లను విద్యార్థినిలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మానవతా ఫౌండేషన్ డా.రమ్య, విశ్రాంతి ఉపాధ్యాయులు డి. సత్యనారాయణ, మర్యాద పౌండేషన్ వారి ప్రతినిధులు మర్యాద కృష్ణారెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు నీలం శ్రీధర్, శ్యాంసుందర్ గౌడు, శ్యామల గౌరీ, శ్రీలత, జ్యోతి, కస్తూర్బా గాంధీ ప్రిన్సిపాల్ సైదా,విద్యార్థులు పాల్గొన్నారు.

## జిల్లాలోని అన్ని జిన్నింగ్ మిల్లుల ద్వారా పత్తి కొనుగోళ్లు చేయాలి

**జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను**

**నారాయణ పేట, నవంబరు 4 ప్రభాతవార్త :** నారాయణపేట జిల్లాలోని అన్ని జిన్నింగ్ మిల్లులలో సీసీఐ ద్వారా పత్తి కొనుగోళ్లు చేయాలని జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను సూచించారు. కలెక్టరేట్‌లో మిల్లర్లతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాలో 7 జిన్నింగ్ మిల్లులు ఉండగా ప్రస్తుతం 5 మిల్లులలో సీసీఐ కొనుగోళ్లు జరుగుతున్నాయని తెలిపారు. పత్తి రైతుల సౌలభ్యార్థం మిగతా 2మిల్లులలో కూడాకొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని సీసీఐ ప్రతినిధులను కోరారు.దీనిపై సీసీఐ అధికారులు చర్యలు తీసుకుంటామని తెలిపారు.రైతులు మంచి నాణ్యతగల పత్తిని 8నుండి 12శాతం తేమతో తీసుకురావాలని తద్వారా మద్దతు ధర పొందవచ్చని సూచించారు. కపాస్ కిసాన్ యాప్‌లో పత్తి ఉత్పత్తి లెక్కల్లో మార్పులు రావడంతో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మిల్లర్లు పేర్కొన్నారు. స్లాట్ బుకింగ్ పద్ధతిపై కేంద్రానికి సమాచారం పంపుతామని అదనపు కలెక్టర్ తెలిపారు.




అధికారులతో మాట్లాడుతున్న జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను

## రైతుల గోస వినాలి

- **సీసీఐ ఏడు క్వింటాళ్ల నిబంధన రద్దు చేయాలి**
- **రైతులకు ఇబ్బందులు కలిగించే సీసీఐ విధానం**

**ఊట్కూర్, నవంబరు 4 ప్రభాతవార్త :** భారత పత్తి సంస్థ (సీసీఐ) అమలు చేస్తున్న ఎకరాకు ఏడు క్వింటాళ్ల పత్తి మాత్రమే కొనుగోలు చేసే నిబంధనను తక్షణమే ఎత్తివేయాలని సామాజిక కార్యకర్త హెచ్. నర్సింహా డిమాండ్ చేశారు. గతంలో మాదిరిగా ఎకరాకు 12 క్వింటాళ్ల వరకు పత్తి కొనుగోలు చేసే విధానాన్ని పునరుద్ధరించాలని ఆయన సీసీఐ అధికారులకు విజ్ఞప్తి చేశారు. రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు సీసీఐ అధికారులకు తగిన ఆదేశాలు జారీ చేయాలని కోరారు. ఈ సంవత్సరం పత్తి కొనుగోలు కేంద్రాల్లో సీసీఐ అధికారులు తేమ శాతం, నాణ్యత, అలాగే ఏడు క్వింటాళ్ల పరిమితి వంటి కొత్త నిబంధనలతో రైతులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆయన విమర్శించారు. అధిక వర్షాల కారణంగా పత్తి దిగుబడి ఎకరాకు మూడు నుంచి నాలుగు క్వింటాళ్ల వరకు మాత్రమే వస్తుందని తెలిపారు. దిగుబడి తగ్గిన నేపథ్యంలో ప్రభుత్వాలు రైతులకు నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. సాధారణంగా తెలంగాణ రాష్ట్రంలో వాతావరణం అనుకూలిస్తే ఎకరాకు 12 నుండి 15 క్వింటాళ్ల వరకు పత్తి పండుతుందని పేర్కొన్నారు. కాబట్టి పాత నిబంధనలను పాటించి సీసీఐ అధికారులు పత్తి కొనుగోలు కొనసాగించేలా ప్రభుత్వాలు వెంటనే చర్యలు తీసుకోవాలని హెచ్. నర్సింహా స్పష్టం చేశారు. రైతులు నర్సింహా డిమాండ్‌కు మద్దతు తెలుపుతూ, సీసీఐ నిబంధనలపై అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు.

# ధన్వాడలో ఈదురుగాలులతో భారీ వర్షం

**వరి, పత్తి పంటలకు తీవ్ర నష్టం - పరిహారం కోరుతున్న రైతులు**

**ధన్వాడ, నవంబరు 4 ప్రభాతవార్త:** ధన్వాడ మండలంలో సోమవారం రాత్రి ఈదురుగాలులతో కూడిన భారీ వర్షం కురిసింది. సుమారు అరగంటపాటు కురిసిన వర్షంతో ధన్వాడలోని ప్రధాన రహదారులు వర్షపు నీటితో పంట పొలాలు వరి పత్తి పంటలు నిండిపోయాయి. ధన్వాడ మండల పరిధిలోని గున్ముక్ల, పాతపల్లి, గోటూరు, యంనోనీపల్లి మంత్రోనిపల్లి, మందిపల్లి, రామకృష్ణపల్లి, కిస్టాపూర్, హనుమాన్ పల్లి గ్రామాల్లో వర్షం తీవ్ర ప్రభావం చూపింది. ఎక్కు వ ప్రాంతాలు ఎక్కువ నీట మునిగిపోయాయి. రాత్రి వేళలో కురిసిన వర్షం కారణంగా పలుచోట్ల చెట్లు కూలిపోయాయి. ఈ అకాల వర్షం కారణంగా చేతికొచ్చిన వరి, పత్తి పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. కోతకు సిద్ధంగా ఉన్న వరి పంటలు తడిసి నేలమట్టమయ్యాయి. పత్తి మొక్కలు ఈదురుగాలులకు కొట్టుకుని కూలిపోయాయి. వర్షం వల్ల పంటలు కిందపడి మొలకెత్తే ప్రమాదం ఉందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఏడాది పొడవునా శ్రమించి పండించిన పంట ఒక వానతో నాశనమైంది. అప్పులు తీర్చుకునే పరిస్థితి లేదు" అని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. వారు ప్రభుత్వాన్ని ఉద్దేశించి పంట నష్టాన్ని వెంటనే అంచనా వేసి పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ శాఖ, రెవెన్యూ అధికారులు గ్రామాల్లో నష్టాన్ని పరిశీలించాలని రైతులు కోరుతున్నారు. స్థానిక ప్రజాప్రతినిధులు వర్షపోటు ప్రాంతాలను సందర్శించి రైతులకు ధైర్యం చెప్పారు. వాతావరణ శాఖ సమాచారం ప్రకారం, వచ్చే 24 గంటల్లో కొంతమేర వర్షం కురిసే అవకాశం ఉందని హెచ్చరిక జారీ చేసింది.



వర్షానికి పాడైన పత్తిపంట

**ఏడాది కష్టం వృథా అయింది..**

ధన్వాడ మండలానికి చెందిన రైతు చంద బాల్ రాజ్ వరి కొత్తగా మూడు ఎకరాలు వరి పంట వేశాను . ఇంకొక వారం అయితే కోత కోసేవాన్ని ఇంతలోనే చేతికి వచ్చిన పంట నిన్నటి భారీ వర్షంతో వరి మొత్తం కింద పడి పోయింది.ఏడాది కష్టం వృథా అయింది. మండల వ్యవసాయ అధికారులు వరి, పత్తి పంటలను పరిశీలించి నష్టపరిహార మందించి రైతులను ఆదుకోవాలని కోరుతున్నాను అంటూ చందా బాల్ రాజ్ ఆవేదన వ్యక్తం వ్యక్తం చేశారు.



*ధన్వాడ రైతు చందా బాల్ రాజ్*

**వరి పత్తి రైతులకు వర్షం దెబ్బ**

నిన్నటి భారీ వర్షంతో ధన్వాడ మండలంలో పత్తి వరి పంటలు పూర్తిగా నేలమట్టమయ్యాయి. చాలా కష్టపడి వేసిన పంట నీటమునిగి నష్టపోయింది. ఈ నష్టాన్ని గుర్తించి, అధికారులు వెంటనే పంట నష్టం అంచనా వేసి నష్టపరిహారం ఇవ్వాలి," అని ధన్వాడ మండ లం రైతు వై.రాజు (వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు) కోరారు. అదే సమయంలో ఆయన సిసిఐ కొనుగోలు విధానంపై కూడా ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో సిసిఐ ఒక్క ఎకరాకు సు మారు 12 క్వింటాళ్లు పత్తి కొనుగోలు చేసేది. కానీ ఇప్పుడు అదే ఎకరాకు కేవలం 7 క్వింటాళ్ల వరకు మాత్రమే కొనుగోలు చేస్తున్నా రని చెబుతున్నారు. దీంతో రైతులు భారీగా నష్టపోతున్నారు. ప్రభుత్వం, అధికారులు పాత విధానాన్ని కొనసాగించి, రైతులకు న్యాయం చేయాలని మేము విజ్ఞప్తి చేస్తున్నాం," అని వై.రాజు అన్నారు. అలాగే ఆయన వర్షంతో నష్టపోయిన వరి పత్తి పంట పొలాలను వ్యవసాయ అధికారి పర్యవేక్షణ చేసి తక్షణ సహాయం అందించాలని కోరారు.



వర్షానికి దెబ్బతిన్న పంటను చూయిస్తున్న వృద్ధ రైతు



*ధన్వాడ మండలం రైతు వై.రాజు*

## అన్నం పెట్టే రైతులు ఆదుకోవడమే ప్రభుత్వ లక్ష్యం

**ఆత్మకూర్ నవంబర్ 4, ప్రభాతవార్త :** దేశానికి అన్నం పెట్టే రైతును ఆదుకోవడమే తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాలు క్షేమని ఆత్మకూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ రహమతుల్లా ఆత్మకూరు మండలం పిఏసిఎస్ అధ్యక్షులుగాడి కృష్ణమూర్తి తదితరులు అన్నారు. రాష్ట్ర పాడి పరిశ్రమ అభివృద్ధిశాఖ మంత్రివర్యులు వాకిటి శ్రీహరి ఆదేశాలతో మంగళ వారంరోజు మున్సిపల్ కేంద్రమైన ఆత్మకూరుపట్టణంలోని మార్కెట్ యార్డు ఆవరణలో మండలంలోని మూలమల్ల మరియు పిన్నంచర్ల గ్రామాలలో వరిధాన్యం కొనుగోలుకేంద్రాలను వారు ప్రారంభించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ప్రస్తుత ఖరీఫ్ సీజన్లో ప్రియదర్శిని జూరాలప్రాజెక్టు మరియు రామన్పాడు బ్యాలెన్స్ రిజర్వాయర్ ఆయకట్టు పరిధిలోని రైతులు పండించే ప్రతి గింజను కొనేందుకు రాష్ట్ర మంత్రి ఆదేశాలు జారీ చేశారని అందులో భాగంగానే ఉమ్మడి ఆత్మకూరు మండలంలో అవసరమైతే ప్రతి గ్రామంలో కూడా వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని వారు అన్నారు. రైతుల పండించిన సన్న రకం వరి ధాన్యానికి ప్రభుత్వం 500 రూపాయలు బోనస్తులు ఇస్తున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరూ కూడా దళారులను నమ్మి మోసపోకుండా ప్రభుత్వానికి మాత్రమే వరి ధాన్యాన్ని విక్రయించేలా అధికారులు రైతులకు సహకరించాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

## సమష్టి కృషితో బాల్య వివాహాలను నిర్మూలిద్దాం

**వీపనగండ్ల నవంబర్ 4, ప్రభాతవార్త:** బాల్య వివాహాల నిర్మూలనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములైనప్పుడే బాలికల హక్కులను పరిరక్షించిన వారమవుతామని ఐసిడిఎస్ సూపర్వైజర్ సోని అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేజ్ చైల్డ్ ప్రొటెక్షన్ కమిటీ సభ్యులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె పాల్గొని ప్రసంగించారు. బాల్య వివాహాల సమాచారాన్ని దాచిపెట్టడం వల్ల మైనర్ బాలి జీవితాన్ని ఆపదలో పడవేసిన వారమవుతామని ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకొని సమాచారం తెలిసిన వెంటనే సంబంధిత అధికారులకు తెలియజేయాలని ఆమె విజ్ఞప్తి చేశారు. డ్రాప్ అవుట్ అయిన బాలికలపై ప్రత్యేక నిఘా పెట్టాల్సిన బాధ్యత అంగన్వాడీ టీచర్లదేనని ఆమె అన్నారు. అంగన్వాడి కేంద్రాలలో పూర్వ ప్రాథమిక విద్యను అభ్యసిస్తున్న చిన్నారుల్లో తక్కువ బరువు ఉన్న వారిని గుర్తించి వారు శారీరకంగా మానసికంగా ఎదిగేందుకు అవసరమైన వైద్య పరీక్షలు చేయించి ప్రభుత్వం అందిస్తున్న పలు రకాల పౌష్టికాహారాన్ని క్రమం తప్పకుండా చిన్నారులకు అందివ్వాలని ఆమె అంగన్వాడి టీచర్లకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రమేష్ రెడ్డిఅంగన్వాడి టీచర్లు సుగుణభాయ్ సువర్ణ. కమల. మహేశ్వరి ఎల్లమ్మ, పంచాయతీ వర్కర్లు పలువురు మహిళలు పాల్గొన్నారు.



సమావేశాల్లో మాట్లాడుతున్న అంగన్వాడి సూపర్వైజర్

## విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో చదవాలి

**గద్వాల టౌన్ నవంబర్ 4, ప్రభాతవార్త:** ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యార్థులు తాము అనుకున్న రంగాల్లో రాణించేందుకు ఉన్నత లక్ష్యాలతో చదువుకోవాలని జిల్లా ఉపాధి కల్పన అధికారి ప్రియాంక పిలుపునిచ్చారు. జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్ ఆదేశాల మేరకు మంగళవారం గట్టు మండలం మాచర్ల, ఇందువాసి గ్రామాల్లోని జడ్పీహెచ్ఎస్ తొమ్మిది, పదో తరగతి విద్యార్థులకు ఆయా పాఠశాలల్లో ప్రత్యేక ప్రేరణాత్మక తరగతుల నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు ప్రతిరోజు తరగతులకు హాజరై ఉపాధ్యాయులు చెప్పే పాఠాలను శ్రద్ధగా విని అర్థం చేసుకోవాలన్నారు. ప్రతి పాఠాన్ని కేవలం ఒక సబ్జెక్టుగా చూడకుండా తమ భవిష్యత్తును మార్చే గొప్ప అవకాశంగా భావించాలని సూచించారు. ఉపాధ్యాయులు రేపు చెప్పబోయే పాఠాన్ని ఒకరోజు ముందుగానే విద్యార్థులు ఇంటి వద్ద చదువుకుని వస్తే ఆ పాఠంపై విద్యార్థులకు శ్రద్ధ పెరిగి సులభంగా అర్థమవుతుందన్నారు. తరగతి గదిలో ఉపాధ్యాయులు చెప్పే పాఠాలను వినకుండా ఇతర విషయాలు ఆలోచిస్తే ఏకాగ్రత కోల్పోవాల్సి వస్తుందన్నారు. క్రమశిక్షణ అలవర్చుకొని, సమయపాలన పాటిస్తూ, ఉపాధ్యాయులు ఇచ్చిన హోంవర్క్‌ను ఎప్పటికప్పుడు పూర్తి చేసుకోవాలన్నారు. చదువులో చురుగ్గా రాణించాలంటే శారీరకంగా, మానసికంగా ఉల్లాసంగా ఉండేందుకు వ్యాయామం చేసేందుకు, సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొనేందుకు కూడా కొంత సమయం కేటాయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న ఉపాధి కల్పన అధికారి

## సమాజంలోని అన్ని వర్గాలకు వాసవిక్లబ్ సేవలు

**- ఇంటర్నేషనల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ జూలూరు రమేష్ బాబు**

**కల్వకుర్తి, నవంబర్ 4 ప్రభాతవార్త:** వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ద్వారా సమాజంలోని అన్ని వర్గాలకు సామాజిక సేవలు అందిస్తున్నామని వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ జూలూరు రమేష్ బాబు తెలిపారు. మంగళవారం తన నివాసంలో వాసవి క్లబ్, వనిత క్లబ్ కల్వకుర్తి నూతన కమిటీ ఎన్నిక నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా 200 దేశాలలో వాసవిక్లబ్‌ల ఆధ్వర్యంలో సేవలు నిర్వహిస్తున్నామన్నారు. చేసిన సేవలకు రాష్ట్రపతి అవార్డు సైతం వాసవి క్లబ్ ఇంటర్నేషనల్‌కు లభించిందన్నారు. కల్వకుర్తి వాసవి క్లబ్ ఆధ్వర్యంలో చేస్తున్న సేవలు మరింత ముందుకు తీసుకువెళ్లాలని రమేష్ బాబు కోరారు. ఈ సందర్భంగా వాసవి క్లబ్ అధ్యక్షునిగా బాదం హరీష్, కార్యదర్శిగా గోవింద సంతోష్, కోశాధికారిగా మాచిపెద్ది రవి, వనిత క్లబ్ అధ్యక్షురాలుగా బాదం సాయి లక్ష్మి, కార్యదర్శిగా గోవిందు మోనిక, కోశాధికారిగా మాచిపెద్ది కల్పనలు 10 10 ఫాం ను ఎలెక్ట్ గవర్నర్ కల్మిచర్ల రమేష్‌కు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2026లో క్లబ్ ద్వారా సేవలను పెద్ద ఎత్తున చేపట్టాలన్నారు. క్లబ్ ఇంటర్నేషనల్ అడిషనల్ కోశాధికారి కల్వ హరికృష్ణ మాట్లాడుతూ గతానికి భిన్నంగా సేవలను కొనసాగించాలన్నారు. ఈ సందర్భంగా నూతన కమిటీని శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు శివ జగదీశ్వర్, కలిమిచర్ల గోపాల్, చిదిరి శ్రీనివాస్, జూలూరు సత్యం, సంతోష్, అశోక్, మాజీ అధ్యక్షురాలు శ్రీలక్ష్మి, కలిమిచర్ల స్రవంతి, అధ్యక్షుడు బాదం రాఘవేందర్, బాదం ధనలక్ష్మి, కార్యదర్శి నీలా కోటేశ్వర్, కోశాధికారి మాచి పెద్ది రవి, కల్పన, చిగుళ్లపల్లి శ్రీధర్, కిషన్ తదితరులు పాల్గొన్నారు.

## మత్తు పదార్థాలపై పోరాటంలో విజయం సాధించిన పోలీసులకు రివార్డు జిల్లా ఎస్పీ డా. వినీత్

**నారాయణ పేట, నవంబరు 4 ప్రభాతవార్త :** నారాయణపేట జిల్లాలో నిషేధిత మత్తు పదార్థాల సరఫరాపై గట్టి పర్యవేక్షణలో భాగంగా గంజాయి సరఫరా చేస్తున్న నిందితులను పట్టుకొని పెద్ద మొత్తంలో గంజాయి స్వాధీనం చేసిన పోలీసు బృందానికి జిల్లా ఎస్పీ డా .వినీత్ రివార్డులు అందజేశారు. మక్తల్ సర్కిల్ టాస్క్ ఫోర్స్ సిబ్బంది ఈ ఆపరేషన్‌లో కీలక పాత్ర పోషించారు. మక్తల్ సీఐ రామ్‌లాల్, ఎస్సైలు పురుషోత్తం, ఎస్ఎమ్ నవీద్, హెచ్‌సీ గోప్యనాయక్, కానిస్టేబుళ్లు రాఘవేందర్, రామస్వామి, అశోక్ కుమార్, శ్రీకాంత్ భానులను ఎస్పీ అభినందించి ప్రోత్సహించారు. ఈ సందర్భంగా ఎస్పీ డా.వినీత్ మాట్లాడుతూ మత్తు పదార్థాలు యువత భవిష్యత్తును నాశనం చేస్తున్నాయన్నారు. జిల్లాలో గంజాయి డ్రగ్స్ వంటి నిషేధిత పదార్థాలపై పూర్తిగా అరికట్టడమే మా ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. పోలీసులు నిబద్ధతతో కష్టపడి పనిచేస్తే రివార్డులు సహజంగానే వస్తాయని ప్రతి పోలీసు సభ్యుడు ప్రజల రక్షణకు కట్టుబడి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీలు నల్లపు లింగయ్య, మహేష్ తదితర అధికారులు పాల్గొన్నారు.




పోలీసులకు రివార్డులు అందజేస్తున్న జిల్లా ఎస్పీ

## రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన ఆత్మకూరు విద్యార్థి




**ఆత్మకూర్ నవంబర్ 4, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నటువంటి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ లో భాగంగా ఆత్మకూరు పట్టణానికి చెందిన అరవింద్ రాష్ట్రస్థాయి కరాటే పోటీలకు ఎంపికైనట్లుగా ఆత్మకూర్ కరాటే మాస్టర్ నరేందర్ ప్రభాతవార్తకు తెలిపారు. ఉమ్మడి జిల్లా నుండి కరాటే పోటీలో పాల్గొని మహబూబ్నగర్ పట్టణంలో జరిగిన రాష్ట్రస్థాయి కరాటే పోటీలకు ఆత్మకూరుకు చెందిన అరవింద్ ఎంపిక కావడం పట్ల ఆత్మకూరు పట్టణానికి గర్వకారణమని ఆత్మకూరు మార్కెట్ కమిటీ చైర్మన్ రహమతుల్లా వనపర్తి కరాటే స్కూల్స్ అసోసియేషన్ అధ్యక్షులు గోపాల్ ప్రధాన కార్యదర్శి కాదర్ తదితరులు విద్యార్థిని ప్రత్యేకంగా అభినందించారు.

## నేడు శ్రీ వాల్మీకి ఆలయంలో కార్తీక దీపోత్సవం

**వమహబూబ్‌నగర్, నవంబరు 4 ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని శ్రీ వాల్మీకి మహర్షి ఆలయంలో కార్తీక పౌర్ణమి సందర్భంగా కార్తీక దీపోత్సవం పూజా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు శ్రీ వాల్మీకి సేవా సంఘం సభ్యులు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్తీక దీపోత్సవ కార్యక్రమంలో గణపతి పూజ, లింగాభిషేకం, పల్లకి సేవ, భజనలు, అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు సభ్యులు తెలిపారు. ఈ కార్తిక దీపోత్సవ కార్యక్రమంలో వాల్మీకి కులస్తులు, ప్రజలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని సంఘం సభ్యులు తెలిపారు.


## విద్యుత్ ఘాతానికి గొర్రెలు మృతి

**ఉప్పునుంతల, నవంబ 4 ప్రభాతవార్త :** మండల సముదాయంపరిధిలో గలఎంఆర్సి కార్యాలయం వెనుకభాగంలో ఉన్న విద్యుత్తు ట్రాన్స్ఫర్మర్ వద్ద విద్యుద్ఘాతానికి రెండు గొర్రెలు మృతి చెందాయి. మంగళవారం మధ్యాహ్నం మండల సముదాయంఆవరణలో మండల కేంద్రానికి చెందిన డొంక పెద్దయ్య గొర్రెలను మేపుతుండగా ట్రాన్స్ఫర్మర్ వద్ద దురదృష్టవశాత్తు విద్యుద్ఘాతానికి రెండు గొర్రెలు అక్కడికక్కడే మృత్యువాత పడ్డాయి. కార్యాలయం సమీపంలో ఉన్న ఉద్యోగస్తులు వెంటనే విద్యుత్ సబ్ స్టేషన్‌కు సమాచారం అందించారు. దీంతో సరఫరా నిలిపివేశారు. విద్యుత్ సరఫరా నిలిపి వేయకపోతే మరిన్ని గొర్రెలు చనిపోయే ప్రమాదం ఉన్నది.

## పంటల పరిశీలన

**ఉప్పునుంతల, నవంబరు 4 ప్రభాతవార్త :** మండలంలోని మర్రిపల్లి గ్రామంలో సోమవారం రాత్రి కురిసిన వర్షానికి వరి పంట నేలమట్టమైంది. రైతుల నుంచి సమాచారం అందుకున్న మండల విస్తీర్ణాధికారిణి లక్ష్మి రాగ సంధ్య క్షేత్రస్థాయిలో పరిశీలించారు. మర్రిపల్లి గ్రామంలో మొల్గర మురళి అనే రైతు పొలంలో వర్ష కాలంలో సాగు చేసుకున్న వరి పంట చేతికి అందే సమయంలో వర్షం తాకిడికి వరి పంట నేలమట్టమైంది. క్షేత్రస్థాయిలో జరిగిన నష్టం పై అంచనా తయారుచేసి నివేదికను ఉన్నత అధికారులకు అందజేయనున్నట్లు మండల విస్తీర్ణాధికారిణి లక్ష్మి రాగ సంధ్య పేర్కొన్నారు.

## బస్సులు నిలపాలని రోడ్డుపై బైఠాయించిన విద్యార్థులు



రోడ్డుపై బాటయించిన విద్యార్థులతో మాట్లాడుతున్న ఎస్సై

**అయిజ నవంబర్ 4, ప్రభాతవార్త:** పట్టణ పరిధిలోని పరిధి పురం గ్రామంలో పాఠశాల విద్యార్థులకు బస్సులు నిలపాలని మంగళవారం అంతర్జాతీయ రహదారిపై విద్యార్థులు బైఠాయించి నిరసన తెలిపారు సందర్భంగా వారు మాట్లాడుతూ పరిధి పురం గ్రామ స్టేజి దగ్గర బస్సులు ఆపడం లేదని దీంతో అయిజపటనానికి వెళ్లే విద్యార్థులకు పాఠశాల సమయంలో ప్రత్యేకమైన బస్సులు లేక విద్యార్థులు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నామని తెలిపారు. తమ గ్రామానికి ప్రత్యేక బస్సు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ నిరసన తెలిపారు. దీంతో స్థానిక ఎస్సై శ్రీనివాసరావు సంఘటన స్థలానికి చేరుకొని విద్యార్థులకు బస్సు ఏర్పాటు చేసేందుకు తాము ఆర్టీసీ అధికారులతో సంప్రదిస్తామని విద్యార్థులకు హామీ ఇవ్వడంతో నిరసన విరమించారు.

## బీసీలకు 42% రిజర్వేషన్లు 9వ షెడ్యూల్‌లో చేర్చాలి

**నారాయణపేట, నవంబరు 4 ప్రభాతవార్త :** నారాయణపేట బీసీలకు విద్యా, ఉద్యోగ, స్థానిక సంస్థల్లో 42% రిజర్వేషన్లు కల్పించే బిల్లులను 9వషెడ్యూల్‌లో చేర్చాలని 42బీసీ రిజర్వేషన్ సాధనసమితి డిమాండ్ చేసింది. ఈమేరకు జిల్లాజాయింట్ కలెక్టర్‌కి విజ్ఞప్తి పత్రం అందజేశారు. సమితి నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మార్చ్ 2025లో బిల్లులునంబర్లు 3,4ద్వారా రిజర్వేషన్లను 42కి పెంచి ఆమోదించినా, కేంద్రం వాటిని ఇప్పటివరకు 9వ షెడ్యూల్‌లో చేర్చలేదని తెలిపారు. ఈ బిల్లులు కేంద్రం వద్ద ఏడునెలలుగా పెండింగ్‌లో ఉన్నాయని రాష్ట్ర ప్రభుత్వం అఖిలపక్ష సమావేశాలు నిర్వహించి కేంద్రంపై ఒత్తిడి తేవా లని కోరారు. రాబోయే శీతాకాల పార్లమెంట్ సమావేశాల్లో ఈ బిల్లుల ను 9వ షెడ్యూల్‌లో చేర్చేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని వారు కేంద్రాన్ని డిమాండ్ చేశారు. రిజర్వేషన్లలో ఉపవర్గీకరణ చేసి అత్యంత వెనుకబడిన వర్గాలకు తగిన ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. కామారెడ్డి బీసీ డిక్లరేషన్‌లో పేర్కొన్న బీసీ సబ్ ప్లాన్ ప్రకారం ప్రతి సంవత్సరం రూ.20,000 కోట్ల వ్యయం చేయాలని మొదటి సంవత్సరంలో కేటాయించిన రూ.9,200 కోట్లు ఈ ఆర్థిక సంవత్సరంలోనే ఖర్చు చేయాలని వారు డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని నామినేటెడ్ పోస్టులు కమిషన్లు బోర్డులు సలహా మండలాల్లో కనీసం 90% ప్రాతినిధ్యం బీసీ,ఎస్సీ, ఎస్టీలకు కల్పించాలని వారు కోరారు. ఇది రాజ్యాంగ స్ఫూర్తికి సామాజిక న్యాయానికి సమాన అవకాశాలకు అనుగుణమని సమితి ప్రతినిధులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ, జేఏసీ జిల్లా కన్వీనర్ బలిజ వీరేష్, ఈశ్వర్, నరేష్ ముదిరాజ్, శివకాంత్ గౌడ్, మహేష్ గౌడ్, అంజి, గువ్వల శివరాజ్, డేవిడ్, మల్లికార్జున్, వేణు మహారాజ్, ఎరుపుల ఆంజనేయులు, ఎన్.అశోక్, నరసింహ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న బీసీ రిజర్వేషన్ సాధన సమితి నాయకులు

## ధన్వాడలో మధ్యాహ్న భోజన సామాగ్రి పంపిణీ

**ధన్వాడ, నవంబరు 4 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన ధన్వాడ ఎంఆర్సి కార్యాలయంలో మంగళవారం మధ్యాహ్న భోజన ఏజెన్సీ నిర్వాహకులకు మధ్యాహ్న భోజన సామాగ్రిని అందించారు. ఎంఈఓ గాయత్రి మండలంలోని ఆయా పాఠశాలల ఏజెన్సీ నిర్వాహకులతో పాటు ప్రధానోపాధ్యాయులకు సామాగ్రిని పంపిణీ చేసి సామాగ్రిని సద్వినియోగం చేసుకొని మంచిగా ఉంచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో పాటు సిఆర్పి నారాయణ, వెంకట రాములు, రాఘవేంద్ర నాయుడు పాల్గొన్నారు.


భోజన సామాగ్రి అందజేస్తున్న దృశ్యం

## తేమశాతం 20 వరకు కొనుగోలు చేయాలి..

**- బిజెపి జిల్లా అధ్యక్షులు పి శ్రీనివాస్ రెడ్డి**



**మహబూబ్‌నగర్ నవంబర్ 4,ప్రభాతవార్త :** తేమశాతం 20 వరకు కొనుగోలు చేయాలని బిజెపి జిల్లా అధ్యక్షులు పి శ్రీనివాస్ రెడ్డి డిమాండ్ చేశారు. ఎకరాకు కనీసం 15 క్వింటాళ్ల పత్తి దిగుబడి వస్తుందని ఇదివరకు ఎకరాకు 14 క్వింటాళ్ల కొనుగోలు చేసిన సిసిఐ ఇప్పుడు ఎకరాకు ఏడు క్వింటాళ్లు మాత్రమే కొనుగోలు చేయాలని నిబంధనలు విధించడం సరికాదని సీసీఐ నిబంధనలు సరికాదని మంగళవారం ఒక ప్రకటనలో ఖండించారు. తేమశాతం 8 నుంచి 12 కంటే ఎక్కువ ఉంటే తీసుకోమని ఆంక్షలు విధించడంతో పత్తి రైతులు ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని 20 వరకు తేమ శాతం ఉన్న కొనుగోలు చేయాలని అన్నారు. ప్రభుత్వం వెంటనే సమస్యను పరిష్కరించి కొనుగోలు వేగవంతంగా జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ ప్రభంజనం

**దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి**

**దేవరకద్ర, నవంబరు 4 ప్రభాతవార్త:** జూబ్లీహిల్స్ లో కాంగ్రెస్ ప్రభంజనం కొనసాగుతుందని, జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు ఖాయమని దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా దేవరకద్ర ఎమ్మెల్యే మాట్లాడుతు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపొందడం ఖాయమన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నింటినీ ఖచ్చితంగా అమలు చేసి తీరుతుందని దీంతో ప్రజల మద్దతు కాంగ్రెస్ పార్టీకే ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలుపొందడం ఖాయమని దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


జుబ్లిహిల్స్‌లో ప్రచారం చేస్తున్న దేవరకద్ర ఎమ్మెల్యే

## వంటగది నిర్మించాలని ఎంపీడీఓకు వినతి

**దామరగిద్ద, నవంబరు 4 ప్రభాతవార్త:** దామరగిద్ద మండల కేంద్రంలోని బాలికల ప్రాథమిక పాఠశాలలో వంట గది నిర్మాణం అసంపూర్తిగా నిర్మించారు. కాంట్రాక్టర్ నిరక్ష్యం వలన వంటగది నిర్మాణం పనులు పెండింగ్లో ఉంది. వర్షంలో వంట చేయడానికి ఇబ్బందులు ఎదుర్కొంటూ వర్షంలో వంట చేస్తున్నారు. ఈ వర్షం వలన విద్యార్థులకు భోజనం సమయానికి వండించడం లేదు, అలాగే విద్యార్థులు వర్షంలో తడుస్తూ భోజనం చేస్తున్నారు. కావున వంటగది నిర్మాణ పనులు తక్షణమే చేపట్టాలని ఎంపీడీవో సాయి లక్ష్మికి మంగళవారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు మోహన్, సిఐటియు మండల కార్యదర్శి జోషి,ఎస్ఎఫ్ఐ మండల నాయకులు మహేష్ కుమార్ యాదవ్, అరవింద్ పాల్గొన్నారు.


ఎంపిడిఓకు వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం

## శివాజీ విగ్రహ ప్రతిష్టాపనకు ఐక్యంగా కృషి చేద్దాం

**నారాయణ పేట, నవంబరు ప్రభాతవార్త:** నారాయణపేట జిల్లా జాజాపూర్ గ్రామంలో సామ్రాట్ శివాజీ మహారాజ్ విగ్రహ ప్రతిష్టాపనకు హిందూ సమాజ్ సభ్యులు ఐక్యంగా కృషి చేయాలని నిర్ణయించారు.అంబా భవాని మాత దేవాలయంలో జరిగిన సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. విగ్రహ స్థాపన, హిందూ సమాజ గౌరవానికి ప్రతీక అని అందరూ కలిసికట్టుగా పనిచేస్తే అది విజయవంతం అవుతుందని సభ్యులు పేర్కొన్నారు. అనంతరం విగ్రహ స్థాపన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నిక చేశారు. అధ్యక్షుడిగా ఆలుగడ్డ రవి, ఉపాధ్యక్షుడిగా మల్లేష్, కార్యదర్శిగా క్యాతంపల్లి రవి, కోశాధికారిగా కుమ్మరి వెంకటేష్‌లు ఎన్నికయ్యారు. కార్యవర్గ సభ్యులుగా ఈడికి నవీన్, సిరిగిరి శ్రీధర్, కోళ్ల విజయ్, మల్లేష్ తదితరులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో హిందూ సమాజ్ సభ్యులు, యువకులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## ఉపాధి అవకాశాలపై అవగాహన

**మద్దూరు, నవంబరు 4 ప్రభాతవార్త :** మద్దూరు మున్సిపాలిటీ పట్టణ కేంద్రంలో మంగళవారం మహిళా సమైక్య సంఘం ఆధ్వర్యంలో వివిధ గ్రామాల మహి ళాసంఘాల సభ్యులకు ఉపాధి అవకాశాలపై ఏపీఎం కృష్ణవేణి ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వ హించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా సేర్పు పిఎంఐబి భీమయ్య ప్రధాన అతిథిగా పాల్గొని మాట్లా డుతూ గ్రామ స్థాయి స్వయం సహాయక సంఘాలు, గ్రామసంఘాలు, మండల మహిళా సమైక్యలు మరింత బలపడే దిశగా కృషి చేయాలని సూచిం చారు. మహిళల సాధికారత, జీవనోపాధుల అభివృద్ధి, మండల మహిళా సమైక్య కార్యకలాపాల నిర్వహణ తదితర అంశాలపై మాట్లాడారు.



### నిబద్ధత తో పారదర్శకంగా విధులు నిర్వహించినప్పుడు

# మంచి గుర్తింపు ఉంటుంది

**ఉప్పునుంతల, నవంబరు 4 ప్రభాతవార్త :** విధుల పట్ల అంకితాభవం తో పనిచేస్తూ పారదర్శకంగా విధులు నిర్వహించి బదిలీపై వెళ్లిన మంచి పేరు ఎల్లప్పుడు నిలిచిపోతుందని మండల ప్రత్యేక అధికారి నాగేందర్ పేర్కొన్నారు. మధుర స్వభావి, అధికారులను, ప్రజా ప్రతినిధులను సమన్వయ పరుస్తూ పరిపాలన పట్ల నిబద్ధతతో, పారదర్శకంగా నిర్వహించిన ఎంపిడిఓ మోహన్ లాల్ మండల ప్రజలు, అధికారులు ప్రజా ప్రతినిధులు మరువ లేమన్నారు. మంగళవారం రైతు వేదికలో ఆత్మీయ వీడ్కోలు సమావేశం జరిగింది. ఈ సమావేశాన్ని ఇటీవల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నియామకంలో గ్రూప్1 కు ఎంపిడిఓ ఇ.వరుణ్ తేజ అధ్యక్షతన ఘనంగా వీడ్కోలు సమావేశం జరిగింది. ఉప్పునుంతల మండలం ఎంపీడీఓగా పనిచేసిన మోహన్ లాల్ బదిలీపై వెళ్ళడంతో ఆత్మీయ వేడుకలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ప్రసంగిస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలుపరుస్తున్న పథకాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ క్షేత్రస్థాయిలో అందరిని సమన్వయ పరుస్తూ అభివృద్ధి బాటకు తోడ్పాటు నందించారని ప్రభుత్వం అందిస్తున్న ప్రతి పథకంలో జిల్లాలోనే ఉప్పునుంతల మండలానికి ప్రత్యేక గుర్తింపు వచ్చేలా చేశారని పలువురు కొనియాడారు. బదిలీపై వెళ్తున్న ఎంపీడీఓ మోహన్ లాల్ మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న ప్రతి పథకం పట్ల విజయవంతం కావడానికి ప్రజాప్రతినిధులు, పంచాయతీ కార్యదర్శులు, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం సిబ్బంది సహకారంతో ముందుకెళ్లడానికి ఎంతో ఉత్సాహం చూపించారని, భవిష్యత్తులో తనకు అందించిన సహకారం ఇటీవల ఎంపీడీఓ వరుణ్ తేజకు పూర్తి సహాయ సహకారాలు అందించాలని ఈ సందర్భంగా కోరారు. మండలంలో ప్రతి పథకం అమలయ్యే విధంగా అందరి సహకారంతో ముందుకు తీసుకెళ్లడానికి సహకారం అందించారని ఆయన అన్నారు. అనంతరం బదిలీపై వెళ్తున్న మోహన్ లాల్ ను, ఇటీవల ఎంపీడీఓగా బాధ్యతలు స్వీకరించిన వరుణ్ తేజ్ ను శాలువాలు కప్పి,పూల మాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి నాగేందర్, ఎంపిడిఓలు ఈ.వరుణ్ తేజ, మోహన్ లాల్, తహసీల్దార్ సునీత, మాజీ ఎంపీపీ తిప్పర్తి అరుణ నరసింహారెడ్డి, మాజీ జడ్పీటీసీ అనంత ప్రతాప్ రెడ్డి, మండల వ్యవసాయ శాఖ అధికారి కొర్ర రమేష్, మండల విద్యాశాఖ అధికారి చంద్రశేఖర్, మండల పంచాయతీ అధికారి వెంకటేశ్వర్లు,ఎఇ మహేష్, తాలుకా ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు గణేష్, పంచాయతీ కార్యదర్శుల మండల అధ్యక్షుడు అల్లాజీ, ఎపిఓ పర్వతాలు, సూరం ప్రశాంత్ రెడ్డి (బిట్టు),ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు సిహెచ్ శ్రీనివాసులు, యూత్ కాంగ్రెస్ ఇంఛార్జి అంతటి శేఖర్ గౌడ్ ,పంచాయతీ కార్యదర్శులు, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, మహిళా ఉద్యోగులు, ఈజీఎస్, ఈ పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్లు స్థానికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.


బదిలి పై వెళ్తున్న ఎంపిడిఓ మోహన్ లాల్, బాధ్యతలు స్వీకరించిన ఎంపిడిఓ వరుణ్ తేజను సన్మానిస్తున్న పంచాయతీ కార్యదర్శులు

## ఘనంగా ప్రారంభమైన ఉమ్మడి జిల్లా కబడ్డీ క్రీడలు

**మద్దూరు, నవంబరు 4 ప్రభాతవార్త :** మద్దూరు మున్సిపాలిటీ కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలుర క్రీడా మైదానంలో నేడు పాఠశాల హెచ్ఎం సవిత అధ్యక్షతన 69వ స్కూల్ గేమ్స్ ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా స్థాయి అండర్ 17 బాల బాలికల కబడ్డీ టోర్నమెంట్ విజయవంతంగా ప్రారంభించినట్లు ఫిజికల్ డైరెక్టర్ వెంకటప్ప తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మద్దూరు మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీధర్ గారు హాజరై మాట్లాడుతూ ఆరోగ్యకర జీవన విధానానికి క్రీడలు ఎంతో ముఖ్యమని, మన జిల్లా పేరును రాష్ట్ర స్థాయిలో నిలుపాలని కోరారు. జిల్లా స్కూల్ సెక్రెటరీ శ్రీనివాస్ రెడ్డి హాజరై జిల్లా స్థాయి టోర్నమెంట్ మద్దూరులో నిర్వహించడం అభినందనీయమని క్రీడాకారులు గత సంవత్సరములాగా ఈ సంవత్సరం కూడా తెలంగాణలో ఛాంపియన్స్‌గా నిలవాలని కోరారు. ఈ టోర్నమెంటులో ఉమ్మడి జిల్లాలోని 5 జిల్లాలు పాల్గొనగా బాలికలలో నాగర్ కర్నూలు మొదటి బహుమతి, నారాయణపేట రెండో బహుమతి, బాలుర విభాగంలో నారాయణపేట ప్రథమ బహుమతి, నాగర్ కర్నూల్ ద్వితీయ బహుమతి సాధించింది. ఇక్కడ ఎంపికైన విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో పాల్గొనవలసి ఉంటది. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు రత్నయ్య, బాలరాజ్, అనంతసేన, రామకృష్ణ, సాయినాథ్, రవికుమార్, నర్సింలు, బసంత్ రెడ్డి, కృష్ణవేణి, బీరప్ప, రమేష్, పాఠశాల ఉపాధ్యాయులు మొదలగువారు పాల్గొన్నారు.


విజేతలకు బహుమతులు అందజేస్తున్న దృశ్యం

## ఆలయ చుట్టుముట్టు ఏరులై పారుతున్న కల్తీ కల్లు, మద్యం

### చోద్యం చూస్తున్న అధికారులు

**మహబూబ్‌నగర్, నవంబరు 4 ప్రభాతవార్త :** మహబూబ్‌నగర్ జిల్లా నవాబుపేట మండలం పరిధిలోని కాకర్లపాడు గ్రామానికి చెందిన పర్వతాపూర్ మైసమ్మ పరిసర ప్రాంతాల్లో ఏ షాపులో చూసిన ఏ చెట్టు సందులో చూసిన కల్తీ కల్లు, మద్యం సీసాల అమ్మకాలు దర్శనానికి వచ్చే భక్తులకు కనిపించేలా దర్జాగా డిస్‌ప్లే చేస్తూ అమ్మకాలు కొనసాగిస్తున్నారు. ఆలయ ప్రాంగణంలో 10 నుండి 15 బెల్టు షాపులు దర్శనం ఇస్తున్నాయి. ఇష్టారాజ్యంగా 20 నుంచి 30 శాతం పెంచి విక్రయాలు జరుపుతున్నారు. ఎటు చూసినా, పుట్టగొడుగుల్లా మద్యం, బెల్ట్ షాపులు పట్టపగలు బహిరంగంగా విక్రయిస్తున్నారు. పేరుకు కిరాణ షాపులు నిత్యవసర సరుకుల మాదిరిగా ఏ చెట్టు సందులో చూసిన కల్తీ కల్లు, మద్యం అమ్మకాలను కొనసాగిస్తున్నారు. మద్యం షాపుల్లో ఎమ్మార్పీ రేటుకు మద్యం అమ్ముతున్నప్పటికీ, మైసమ్మ ఆలయ ప్రాంగణంలో ఉన్న బెల్టు షాపుల్లో మాత్రం రేట్లను 20 నుంచి 30 శాతం పెంచి విక్రయాలు జరుపుతున్నారు. మైసమ్మ భక్తులకు సంబంధిత అధికారులు కల్తీ కల్లు, మద్యం బెల్టు షాపుల విషయాన్ని మరిచిపోయారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. అయితే ఆలయ ప్రాంగణంలో కల్తీ కల్లు, మద్యం ధరలను మాత్రం ఇష్టారాజ్యంగా పెంచి అమ్మకాలు సాగిస్తున్నారు. దీంతో కల్లు, మద్యం ప్రియులు తప్పని పరిస్థితుల్లో ధర ఎంతైనా కొనుగోలు చేసుకొని సేవించాల్సిన దుస్థితి నెలకొంది. ఆలయానికి విద్యార్థినీ విద్యార్థులు విద్యావంతులైన యువతులు కూడా అధిక సంఖ్యలో హాజరవుతారు. వారికి ఇబ్బందికరంగా అనిపించినా తప్పని పరిస్థితిలో దర్శనం చేసుకుని వెళుతుంటారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి కల్తీ కల్లు, బెల్టుషాపులను అరికట్టాలని ఆలయానికి వచ్చి పోయే భక్తులు కోరుతున్నారు.


ఆలయం ఆవరణలో ఇష్టారాజ్యంగా వెలసిన కల్లు, మద్యం దుకాణాలు

## చేపల పెంపకం ద్వారా అదనపు ఆదాయం పొందవచ్చు

**చేప పిల్లల పంపిణీ చేసిన కాడ వెంకట్ రెడ్డి, మత్స్యకారులకు ఉపాధి అవకాశం**

**మద్దూరు, నవంబరు 4 ప్రభాతవార్త :** మద్దూర్ మున్సిపాలిటీ పట్టణ కేంద్రంలో మంగళవారం మత్స్యశాఖ ఆధ్వర్యంలో చెరువుల్లో చేప పిల్లలను కొడంగల్ డెవలప్మెంట్ అధికారి వెంకట్ రెడ్డి వదిలారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ మత్స్యాభి వృద్ధి పథకంలో భాగంగా లక్షల సంఖ్యలో చేప పిల్లలను ఉచితంగా పంపిణీ జరుగుతుంది అన్నారు. వీటిని చెరువుల్లో వదిలి చేపల పెంపకాన్ని ప్రోత్సహించనున్నట్లు తెలిపారు. రైతులు చెరువులు, కుంటలు, సాగు బావులను సద్వినియోగం చేసుకొని చేపల పెంపకం ద్వారా అదనపు ఆదాయం పొందవచ్చు" అని అలాగే గ్రామీణ ప్రాంతాల్లో చేపల ఉత్పత్తి పెంచడమే కాకుండా, యువతకు ఉపాధి అవకాశాలు కూడా పెరగనున్నాయని ఆయన పేర్కొన్నారు. స్థానిక రైతులు ఈ కార్యక్రమంపై సంతోషం వ్యక్తం చేశారు. ప్రభుత్వం చేపట్టిన ఉపాధి ఆదాయవృద్ధికి దోహదం చేస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్యశాఖ అధికారులు ఖాదర్ అహ్మద్, రెహమాన్, ఫీల్డ్ ఆఫీసర్ వర్ధన్, ఫిసరీస్ అసిస్టెంట్ అనిల్, మాణికప్ప, మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్, మాజీ జెడ్పిసి రఘుపతి రెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ ముద్ది బీమప్ప, పిఏసిఎస్ చైర్మన్ నర్సిములు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, వీరేష్ గౌడ్, రమేష్ రెడ్డి, జంగం బాబు, అశోక్ గౌడ్ ,మత్స్య శాఖ అధ్యక్షులు పిల్ల గంట్ల వెంకటప్ప, జీడి.నర్సింలు, విష్ణు ,మహిపాల్, శ్రీనివాస్, విజయ్, గోవిందు తదితరులు పాల్గొన్నారు.


చెరువులలో చేప పిల్లలను వదులుతున్న దృశ్యం

## శతాబ్ది ఉత్సవాలను విజయవంతం చేయండి

**సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బాల్ నరసింహ**

**గద్వాల టౌన్ నవంబర్ 4, ప్రభాత వార్త:** ఈ నెల 15న జరిగే సిపిఐ ప్రచార జాతరను, శతాబ్ది ఉత్సవాలను విజయవంతం చేయాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు యం. బాల్ నర్సింహా పిలుపునిచ్చారు. మంగళవారం గద్వాల పట్టణంలోని సిపిఐ పార్టీ కార్యాలయంలో సిపిఐ శతాబ్ది ఉత్సవాల కార్యాచరణలో బాగంగా నిర్వహించిన సమావేశానికి బాల్ నర్సింహా ముఖ్యతీదిలుగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యలపైన నిరంతరం పోరాటాలు చేసే గొప్ప చరిత్ర కలిగిన పార్టీ భారత కమ్యునిస్టు పార్టీ అని వారన్నారు. సిపిఐ ఏర్పడి 100ఏండ్లు అవుతున్న సందర్భంగా ఖమ్మంలో లక్షలాది మందితో భారీ బహిరంగ సభ ను నిర్వహించడం జరుగుతుందని, అలాగే రాష్టంలో మూడు ప్రచార జాతలు జరుగుతాయని అందులో ఒకటి గద్వాల జిల్లా నుండి ప్రారంభం అవుతుందన్నారు. ఇప్పటి వరకు సిపిఐ చేసినన్ని పోరాటాలు మరే పార్టీ దేశంలో చేయలేదని పేర్కొన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం మతాల,కులాల పేరిట ప్రజలను మభ్యపెడుతుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. దేశ సమాన సమగ్ర అభివృద్ధిని , ప్రజల అవసరాలను, జీవితాలను గాలికొదిలేసి కేవలం మతం అంటూ కాలం గడుపుతున్నారన్నారు. దేశ పెట్టుబడిని దేశ విదేశీ ధనవంతుల చేతుల్లో పెట్టి దేశ ప్రజల జీవన ప్రమాణాలను దెబ్బతీస్తుందనీ,కేవలం వారి రాజకీయ లబ్ధి కోసం పేద ప్రజల జీవితాలను ఇబ్బందులకు గురిచేస్తుంది అన్నారు.ధరలు పెంచి ప్రజల నడ్డి విరుస్తున్నారని మండిపడ్డారు. దాదాపు 142 కోట్లపైగా జనాభా ఉన్న భారతదేశం పేద ప్రజల సమస్యలు తీరకుండా దేశం ఎట్లా అభివృద్ధి చెందుతుందని ప్రశ్నించారు.నేడు దేశం అభివృద్ధి చెందాలన్న , సామాన్య ప్రజల సమస్యలు తీరాలన్న అది కేవలం పాలకుల విధానాలపై ఆధారపడి ఉందన్నారు. ఇది సాధ్యం కావాలంటే భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) అధికారం వలన మాత్రమే సాధ్యం అన్నారు.అంతకు ముందు సిపిఐ జిల్లా కార్యదర్శి బి .ఆంజనేయులు మాట్లాడుతూ సమావేశ ఎజెండాను, పార్టీ కార్యాచరణను వివరించారు.అలాగే ఈ భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఏర్పడి 100 సంవత్సరాల అయిందని, ఈ నెల 15 న ప్రారంభం అయ్యే ప్రచార జాతను అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొనేలా చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు ఆశన్న ,రంగన్న,రవి,ఉప్పేరు కృష్ణ ,సిద్ధప్ప ,కాసిం , ఏ ఐ ఎస్ ఎఫ్ మాజీ రాష్ట్ర నాయకులు రాము, ఏ ఐ వై ఎఫ్ జిల్లా అధ్యక్షులు పరమేష్,సిపిఐ జిల్లా నాయకులు వెంకట్రాములు, రామాంజనేయులు, ఏఐఎస్ఎఫ్ ప్రవీణ్,వెంకటేష్,ప్రతాప్ తదితర నాయకులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న బాల్ నర్సింహా

### ఎస్సై నవీద్‌ను ప్రశంసిస్తూ

## రివార్డు అందజేసిన ఎస్పీ



ఎస్పీ చేతుల మీదుగా రివార్డు అందుకుంటున్న ఎస్సై నవీద్

**కృష్ణ, నవంబరు 4 ప్రభాతవార్త :** మండల పరిధి కున్సి శివారులోని యాద్గిర్ రహదారిపై సోమవారం జరిగిన అక్రమ గంజాయి సరఫరా అంతరాష్ట్ర ముఠాను ఛేదించిన కేసులో కృష్ణ ఎస్సై ఎస్ఎం నవీద్ రివార్డును అందుకున్నారు. ఈ మేరకు మంగళవారం నారాయణపేట జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ డా. వినీత్ చేతులమీదుగా రివార్డును అందుకున్నారు. జిల్లాలో నిషేధిత మత్తు పదార్థాల సరఫరాపై క్షుణ్ణ పరిశీలనలో భాగంగా ఇటీవల గంజాయి సరఫరా చేస్తున్న వ్యక్తులను పట్టుకొని వారి వద్ద నుండి పెద్ద మొత్తంలో గంజాయి స్వాధీనం చేసుకొని నిందితులను జైలుకు పంపిన మక్తల్ సర్కిల్, టాస్క్‌ఫోర్స్ పోలీసు అధికారులను సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించారు.

## లైసెన్స్ సర్వేయర్లకు నెలవారీ వేతనం ఇవ్వాలి


అదనపు కలెక్టర్‌కు వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం

**నారాయణ పేట, నవంబరు 4 ప్రభాతవార్త :** నారాయణపేట జిల్లా తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన లైసెన్స్ సర్వేయర్ వ్యవస్థ నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలను అందించిన మంచి కార్యక్రమమని మేము సంతోషంగా భావిస్తున్నాము. ఐదు నెలలుగా శిక్షణ పొంది అర్హత సాధించి లైసెన్స్ సర్వేయర్లుగా పనిచేస్తున్న మేము ఇప్పటి వరకు ఎటువంటి స్థిరమైన వేతనం లేకుండా సేవలందిస్తున్నాము. ప్రతిరోజూ ఆఫీసుకు హాజరై భూసర్వే పనులు చేయడానికి వాహన ఖర్చులు వ్యక్తిగత వ్యయాలు ఎక్కువవుతున్నాయి. నెలవారీ జీతం లేకుండా కుటుంబాన్ని పోషించడం కష్టంగా మారింది. గత ఐదు నెలలుగా ఆదాయం లేకపోవడం వల్ల అప్పుల్లో కూరుకుపోయాము. కావున నారాయణపేట జిల్లాలో పనిచేస్తున్న మాకు కనీస స్థిరమైన నెలవారీ గౌరవ వేతనం మంజూరు చేయవలసిందిగా అదనపు కలెక్టర్ శ్రీనుకి వినతి పత్రం అందజేశారు.

## బీఆర్ఎస్ మాజీ మంత్రిని పరామర్శించిన మండల నాయకులు

**కృష్ణ, నవంబరు 4 ప్రభాతవార్త :** తెలంగాణ మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు తండ్రి ఇటీవలే మరణించిన సందర్భంగా మంగళవారం మండల బీఆర్ఎస్ నాయకులు హైదరాబాదులోని తన నివాసంలో మాజీ మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసి తన తండ్రి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా హరీష్ రావును కలిసి మర్యాద పూర్వకంగా కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా మండల బిఆర్ఎస్ నాయకులు శివరాజ్ పాటిల్, వై.శివప్ప, గోనిపెట్ట వెంకటేష్, సంతోష్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## పాఠశాలకు వంట సామాగ్రి పంపిణీ



**నర్వ, నవంబరు 4 ప్రభాతవార్త;** నర్వ మండలం లోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజనం తయారీ కోసం ప్రభుత్వం సరఫరా చేస్తున్న నాణ్యమైన వంట సామాగ్రిని కాంగ్రెస్ పార్టీ నర్వ మండల అధ్యక్షుడు బి.చెన్నయ్య సాగర్ ఆధ్వర్యంలో మండల విద్యాధికారి బి.రాంరెడ్డి తో కలిసి మంగళవారం నర్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలతో పాటు అన్ని పాఠశాలలకు ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు, సిబ్బందికి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యా విధానంలో తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అనేక సంస్కరణలు తీసుకొచ్చి విద్యకు అధిక ప్రాధాన్యత కల్పిస్తున్నారన్నారన్నారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ లు, కాంగ్రెస్ పార్టీ మండల, గ్రామ నాయకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



కళ్యాణ లక్ష్మి, షాదీముబారక్ లబ్ధిదారులకు చెక్కులు అందజేసిన దృశ్యం

# కళ్యాణలక్ష్మి,షాదీ ముబారక్ చెక్కులు అందజేత

**నర్వ, నవంబరు 4 ప్రభాతవార్త:** పేదింటి ఆడ బిడ్డలకు అండగా కల్యాణలక్ష్మి,షాదీ ముబారక్ ఉన్నదని కాంగ్రెస్ పార్టీ నర్వ మండల అధ్యక్షుడు బీసం చెన్నయ్య సాగర్ అన్నారు. మంగళవారం నర్వ మండల కేంద్రంలోని రైతు వేదిక వద్ద మండలంలోని వివిధ గ్రామాలకు సంబంధించి 98 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి,షాదీముబారక్ చెక్కులను రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ నర్వ మండల అధ్యక్షుడు బీసం చెన్నయ్య సాగర్ ఆధ్వర్యంలో తహసిల్దార్ మల్లారెడ్డి, ఎంపీడీవో శ్రీనివాసులుతో కలిసి పంపిణి చేశారు. నర్వ మండల కేంద్రంతో పాటు రాంపూర్,కుమార్ లింగంపల్లి,జంగం రెడ్డిపల్లి,లంకల,యామ్కి,నాగిరెడ్డిపల్లి బెకర్‌పల్లి, ఎల్లంపల్లి, పెద్దకడుమూరు, కొత్తపల్లి,కల్వాల, సిపూర్,పాతర్చేడ్, ఉండేకోడ్, లక్కర్‌దొడ్డి,జక్కన్నపల్లి రాయి కోడు గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు మంజూరైన 99 లక్షల 11 వేల 484రూపాయల విలువ గల చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మహిళల తల్లులు ఈ డబ్బులనువృథాచేయకుండా అవసరానికివినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ కార్యాలయ సిబ్బంది, కాంగ్రెస్ పార్టీ మండల, గ్రామాల ముఖ్య నాయకులతో పాటు ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, కళ్యాణ లక్ష్మి, షాదీముబారక్ లబ్ధిదారులు పాల్గొన్నారు.

# మైసమ్మకు బంగారు హారంతో మొక్కు తీర్చుకున్న భక్తురాలు



అమ్మవారికి రెండు తులాల హారాన్ని సమర్పిస్తున్న భక్తురాలు

**మహబూబ్‌నగర్,నవంబరు 4 ప్రభాతవార్త :** మండల పరిధిలోని కాకర్లపాడు శ్రీ శ్రీ పర్వతాపూర్ మైసమ్మ దేవస్థానం అమ్మవారికి మహమ్మదాబాద్ గ్రామానికి చెందిన భక్తురాలు అరుణ, హరి నాథ్ భక్తులు మంగళవారం పర్వతాపూర్ మైసమ్మ దేవాలయంలో మొక్కు తీర్చుకున్నారు. తమ మొక్కు తీర్చినందుకు రెండు తులాల బంగారు హారాన్ని కానుకగా ధర్మకర్త మండలి చైర్మన్ టి.జగన్మోహన్ రెడ్డికి ఆలయ కమిటీ సభ్యుల సమక్షంలో అమ్మవారికి బంగారు హారాన్ని సమర్పించడం జరిగింది. కోరిన కోరికలు తీర్చే మహిమాన్విత మైసమ్మ దేవిగా ప్రాచుర్యం పొందిన మహబూబ్‌నగర్ జిల్లా నవాబుపేట మండల పరిధిలోని కాకర్లపాడు గ్రామ పర్వతాపూర్ మైసమ్మ దేవి భక్తుల కోరికలను తీర్చే అమ్మవారిగా నిత్యం భక్తులతో కిటకిటలాడుతూ విరాజిల్లు తోంది. బంగారు ఆభరణాన్ని అందజేసే కార్యక్రమంలో చైర్మన్ జగన్మోహన్ రెడ్డితో పాటు ఆలయ సిబ్బంది జి.గోపాల్, కె.మల్లేష్ అనసూయమ్మ, రమేష్‌లు ఉన్నారు.

# అపార్ ఐడి వంద శాతం చేయాలి

## జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఆదేశం



**మహబూబ్‌నగర్ బ్యూరో, నవంబర్ 4,ప్రభాతవార్త:** విద్యార్థులకు అపార్ ఐడి జనరేషన్ వంద శాతం చేయాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల , పోలీస్ లైన్స్ ను సందర్శించారు. పాఠశాలలో ఆపార్ ఐ.డి జనరేషన్ ను కలెక్టర్ పరిశీలించి సూచనలు చేశారు.కలెక్టర్ వెంట స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ ,తదితరులు ఉన్నారు.

# ఐక్యపోరాటాలతోనే 42 శాతం రిజర్వేషన్ సాధ్యం

## బీసీ జేఏసీ చైర్మన్ బెక్కం జనార్దన్

**మహబూబ్‌నగర్, నవంబర్ 4,ప్రభాతవార్త:** బీసీలకు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్ ఐక్య పోరాటాల ద్వారా నే సాధ్య మవుతుందని బీసీ జేఏసీ చైర్మన్ బెక్కం జనార్దన్ అన్నారు. మంగళవారం ప్రెస్‌క్లబ్లో ఏర్పాటు చేసిన బీసీ జేఏసీ రౌండ్ టేబుల్ సమావేశంలో ఆయన మాట్లాడారు. బీసీలు పార్టీల వారీగా విడిపోకుండా వ్యక్తిగత స్వార్థాలు విడిచిపెట్టి బీసీల రాజ్యాధికారం ఏ విధంగా పనిచేయాలని పిలుపునిచ్చారు తెలంగాణ బీసీ మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు మెట్టుకాడి శ్రీనివాస్ ముదిరాజ్ మాట్లాడుతూ రాజకీయ పార్టీలు బీసీలను ఓటు బ్యాంకుగా వాడుకొని వదిలేస్తున్నాయని బీసీలు రాజకీయ చైతన్యంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు షెడ్యూల్ తొమ్మిది ద్వారా చట్టపరంగా బీసీ 42 శాతం రిజర్వేషన్ అమలు చేయడం ద్వారానే బీసీలకు న్యాయం జరుగుతుందన్నారు చట్టపరంగా బీసీలకు న్యాయం చేయాలని చిత్తశుద్ధి రాజకీయ పార్టీల లోపించిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఆచార్య జయశంకర్ వ్యవస్థాపద్యక్షులు తిమ్మసానిపల్లి బ్రహ్మయ్య మాట్లాడుతూ పార్టీలుగా వర్గాలుగా విడిపోయి అనేకృతకు లోన్ అవుతున్నారని గతంలో బీసీ నాయకులు ఎర్ర సత్యం పండుగ సాయన్న వర్గ శత్రువులు ఎవరో గుర్తించాలని స్వాభిమానంతో బీసీలు తిరగబడి రాజ్యాధికారం దిశగా పయనించాలన్నారు గతంలో ఉన్న బీసీ నాయకులు బీసీ ఎమ్మెల్యేలు బీసీల పట్ల అభిమానంతో మెలిగేవారని ఆయన గుర్తు చేశారు ఎమ్మార్పీఎస్ నాయకులు రాయకంటి రామదాసు మాట్లాడుతూ బాబాసాహెబ్ అంబేద్కర్ అందరివాడే సాహు మహారాజ్ స్ఫూర్తితో బీసీ సంఘాలు 42 శాతం రిజర్వేషన్ సాధించుకోవాలని అందుకు ఎమ్మార్పీఎస్ మద్దతు ఉంటుందని వెల్లడించారు డిస్టిక్ క్లబ్ జనరల్ సెక్రెటరీ సంజీవ్ ముదిరాజ్ కు ఈ సందర్భంగా బీసీ సంఘాల నాయకులు సన్మానం చేశారు కాంగ్రెస్ నాయకులు చంద్రకుమార్ గౌడ్ మైత్రి యాదయ్య ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో బీసీ సంఘం అధ్యక్షులు మున్నూరు రాజు కోరమని వెంకటయ్య ఎస్ఎం ఖలీల్ సొరగొని రమేష్ గౌడ్ శ్రీనివాస్ సాగర్ మహేందర్ చందు యాదవ్ సాయిలు యాదవ్ మహేందర్ సారంగి లక్ష్మీనారాయణ టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు శివరాజ్ చిట్యాల సుధాకర్ ప్రజా సంఘాలు కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.




# నాకు వేరే వ్యాపకాలు లేవు..

- నన్ను నమ్మిన ప్రజల కోసమే నా పోరాటం
- రూ.603కోట్లతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ
- మహబూబ్‌నగర్‌ను నెంబర్ వన్ చేయడమే నా లక్ష్యం
- నాది రాజకీయ బ్యాక్‌గ్రౌండ్ కాదు..
- కేంద్రం,రాష్ట్రం కలిస్తేనే అభివృద్ధి
- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి



మీడియా సమావేశంలో మాట్లాడతున్న మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి

**మహబూబ్‌నగర్ బ్యూరో, నవంబర్ 4,ప్రభాతవార్త:** మహబూబ్ నగర్‌ను నెంబర్ వన్ చేయడమే లక్ష్యమని, తనకు భేషజాలే లేవని, కేంద్రం రాష్ట్రంలో ఉన్న నిధులను ఏ విధంగా సద్వినియోగం చేసుకుంటూ ముందుకు సాగుతున్నానని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి స్పష్టం చేశారు. మహబూబ్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ అభివృద్ధి కోసం మొత్తం ..603 కోట్ల వ్యయంతో భారీ ప్రాజెక్టుకు ప్రభుత్వం ఆమోదం తెలిపిందని యెన్నం తెలిపారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యా లయంలో విలేకరులతో మాట్లాడుతూ ఆయన, నగర ప్రజలు దశాబ్దాలుగా ఎదుర్కొంటున్న మురుగు నీటి సమస్యలకు ఇది శాశ్వత పరిష్కారమవుతుందని అన్నారు. శుభ్రమైన, ఆరోగ్యకరమైన పట్టణ నిర్మాణం దిశగా ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తోందని పేర్కొన్నారు. అర్బన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ ఫండ్ ద్వారా ఈ నిధులు విడుదలయ్యాయని తెలిపారు. త్వరలో టెండర్ ప్రక్రియ ప్రారంభమవుతుందని, పనులు అత్యుత్తమ నాణ్యతతో వేగంగా పూర్తి చేయాలని సంబంధిత శాఖలతో సమన్వయం జరుపుతామని ఆయన చెప్పారు.

**ఒక్కొక్కటిగా హామీల అమలు..**

ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీ మేరకు మహబూబ్‌నగర్‌కు ఐఐటి/నిట్ తెచ్చి, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చానని, అందులో ఐఐటి ఇప్పటికే మహబూబ్‌నగర్‌కు వచ్చిం దని, 240 మంది విద్యార్థులతో కళాశాల ప్రారంభం అయిందని గుర్తుచేశారు. ఇప్పుడు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ప్రాజెక్ట్ కూడా అమలు దిశగా సాగుతుండటం సంతోషకరమని అన్నారు. ఎమ్మెల్యేగా గెలిచిన తరువాత ఇప్పటివరకు సుమారు 1000 కోట్ల నిధులు మహబూబ్‌నగర్ అభివృద్ధికి తెచ్చామని, కొన్ని పనులు పూర్తికాగా, మరికొన్ని టెండర్/గ్రౌండింగ్ దశలో ఉన్నాయని వివరించారు. 29ఏళ్ల వయసులోనే కేంద్ర ప్రభుత్వ ఉద్యోగం వదిలి, తెలంగాణ ఉద్యమంలో ప్రజల కోసంపోరాటం చేశానని, ప్రజలసంక్షేమమే తన ధ్యేయమని తెలిపారు. మహబూబ్‌నగర్ అభివృద్ధి, ప్రజల శ్రేయస్సే తనకు మొదటి ప్రాధాన్యత అని పేర్కొన్నారు. 24 గంటలు తాను ప్రజల సంక్షేమం కోసమే పనిచేస్తున్నామని, అందుకే మహబూబ్ నగర్‌కు ఎన్నడూ లేనివిధంగా నిధులు వస్తున్నాయని చెప్పారు. మహబూబ్‌నగర్ ప్రజలు నమ్మినన్ను గెలిపించుకున్నందుకు మహబూబ్‌నగర్ ప్రజలకు అభివృద్ధి, సంక్షేమం అందిస్తానని ఆయన స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో మహబూబ్‌నగర్ ను అన్ని రంగాల్లో మొదటి స్థానంలో ఉంచడమే తన కర్తవ్యం అని, ఏ పార్టీ అని నేను చూడనని రాష్ట్ర ప్రతినిధిగా నేను కేంద్ర ప్రభుత్వంతో అత్యధిక నిధులు తెచ్చేందుకు అన్నివిధాలా ప్రయత్నం చేస్తానని ఆయన స్పష్టం చేశారు. అందుకే పార్టీలకు అతీతంగా రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల సహకారంతో నిధులు తెస్తున్నామని ఆయన చెప్పారు. గతంలో మహబూబ్‌నగర్ అభివృద్ధికి ఈ స్థాయిలో ప్రాజెక్టులు ఎవరైనా తెచ్చినట్లునిరూపిస్తే చర్చకు సిద్దం అన్నారు.ఈ కార్యక్ర మంలోజిల్లా గ్రంథాలయసంస్థ చైర్మన్ మల్లునర్సింహ్మారెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎన్‌పి వెంకటేష్, మారేపల్లి సురేందర్ రెడ్డి, జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం పర్సన్ ఇంచార్జీ గోనెలశ్రీనివాసులు, డిసిసిప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, హన్వాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వి.మహేందర్, సీ జే బెనహర్, సుధాకర్ రెడ్డి, శ్రీనివాస్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# చెంచు కుటుంబాలకు సంక్షేమ పథకాలు

- 16 హ్యాబిటేషన్‌లలో 481 కుటుంబాలకు పథకం వర్తింపజేయాలి
- పీఎం జన్‌మన్ కింద అమలు చేయాలి
- జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఆదేశం



**మహబూబ్‌నగర్ బ్యూరో, నవంబర్ 4,ప్రభాతవార్త:** పి.ఎం జన్ మన్ కింద కింద చెంచు కుటుంబాలకు సంక్షేమ పథకాలు అమలు చేయాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలోని మినీ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గండీడ్, హన్వాడ, మహబూబ్ నగర్ రూరల్, మహమ్మదాబాద్, నవాబుపేట మండలంలోని 16 హ్యాబిటేషన్ లలో 481 కుటుంబాలకు పి.ఎం.జన్ మన్ పథకం సంతృప్త స్థాయిలో అందరికీ అందేలా అమలు చేయాలని అన్నారు. ఆధార్లు లేని వారికి ఆధార్, ఆయుష్మాన్ భారత్ కార్డులు, జన్ ధన్ అకౌంట్లు, క్యాస్ట్ సర్టిఫికెట్లు, రేషన్ కార్డులు, పీఎం కిసాన్ క్రెడిట్ కార్డులు, పీఎం కిసాన్ నిధి,పి.ఎం.సమ్మాన్‌నిధి, ప్రతి కుటుంబా నికి అందించాలని అన్నారు. ప్రతి ఒక్కరూ ఆధార్ కార్డును కచ్చి తంగా తీసుకునేలా సూచించాలని, తహశీల్దార్ జనన ధృవీకరణ పత్రాల వారికి త్వరగా మంజూరు చేసేలా చూడాలని, వారికి జాబ్ కార్డు, ఆత్మీయభరోసా, వృద్ధాప్యపెన్షన్, వితంతు పెన్షన్, డిసే బుల్ పెన్షన్ వంటివి ఇవ్వాలని, హ్యాబిటేషన్ ల వద్ద జి.పి. భవనాలు బిల్డింగులు, ప్రైమరీ స్కూలు, హేబిటేషన్లకు వెళ్ళేందుకు రోడ్డు, మంచినీరు, విద్యుత్తు, అంగన్వాడీలు వంటివి మౌలిక సదు పాయాలు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి కె జనార్ధన్, డి ఆర్ డి ఓ నరసింహులు, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి జరీనా బేగం, వ్యవసాయ శాఖ అధికారి వెంకటేష్,లిడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ చంద్ర శేఖర్,సంబంధిత తహస ల్దార్లు, ఎంపీడీవోలు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఉద్యోగానికే విరమణ..సేవకు కాదు

- స్వచ్ఛంద ఉద్యోగ విరమణ సన్మాన మహోత్సవం
- ముఖ్య అతిథిగా హాజరైన డీఈఓ ప్రవీణ్ కుమార్



స్వచ్ఛంద ఉద్యోగ విరమణ చేస్తున్న వెంకటయ్యను సన్మానిస్తున్న దృశ్యం

**దేవరకద్ర, నవంబరు4 ప్రభాతవార్త:** విరమణ అనేది ఉద్యో గానికి మాత్రమే, సేవకుకాదు అని ప్రభుత్వ ఉపాధ్యాయుడు వెంకటయ్య అన్నారు. దేవరకద్ర మండలం కోయిల్‌సాగర్ గ్రామంలోని పనిచేస్తున్న ఉపాధ్యాయుడు వెంకటయ్య స్వచ్ఛంద విరమణ తీసు కోవడంతో ఆయన సన్మాన కార్యక్రమం దేవరకద్ర మండల కేంద్రంలోని శ్రీనివాస గార్డెన్‌లో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డీఈవో ప్రవీణ్ కుమార్ హాజరై వెంకటయ్యను శాలువాతో ఘనంగా సన్మానించారు. కోయిల్ సాగర్ జిల్లా పరిషత్ ఉపాధ్యాయ బృందం, వివిధ గ్రామాల పూర్వ విద్యార్థులు,తోటి ఉపాధ్యాయులు, విద్యార్థులు, అభిమా నులు, బంధువులు, వెంకటయ్యను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. తమకు విద్యాబుద్ధులు నేర్పిన వెంకటయ్య సార్ ఉద్యోగవిరమణ పొందడం పట్ల బాధ పడుతూ విద్యార్థులు కంటతడి పెట్టారు. అనంతరం స్వచ్ఛంద ఉద్యోగ విర మణ పొందుతున్న వెంకటయ్య మాట్లా డుతూ పవిత్రమైన ఉపాధ్యాయవృత్తిలో సేవలుఅందించినందుకు గర్వంగా ఉందన్నారు. ఉద్యోగ విరమణ సందర్భంగా విద్యా ర్థులు, తోటి ఉపాధ్యాయులకు దూరం కావడం బాధాకరమైన విషయం అయినప్పటికీ ప్రతిఉద్యోగికి విరమణ తప్పనిసరని అన్నారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు, అభిమానులు, బంధు వులు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# భర్తను హత్య చేసి.. శవాన్ని ప్రాజెక్టులో పడేసి..

- ప్రియుడితో కలిసి భర్తను ఘాతుకానికి పాల్పడిన భార్య
- 72 గంటల్లోనే కేసు ఛేదించిన వనపర్తి సిఐ, బృందం
- దర్యాప్తుతో వెలుగులోకి సంచలన నిజాలు



నిందితుల వివరాలు వెల్లడిస్తున్న ఎస్పీ రావుల గిరిధర్

**వనపర్తి క్రైమ్, నవంబరు 4 ప్రభాతవార్త:** వనపర్తి పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో పాన్‌గల్ రోడ్డు గణేష్ నగర్‌కు చెందిన నాగమణి ప్రియుడు శ్రీకాంత్‌లను భయంకరమైర హత్య కేసులో నింది తులుగా గుర్తించారు. హత్య కేసు వివరాలు జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ వెల్లడించారు. ప్రియునితో కలిసి ఆమె భర్తను అక్టోబరు 25వ తేదీన రాత్రి సమయంలో మద్యంతో మత్తెక్కించి, కూలర్ తాడు సహాయంతో కురుమూర్తిని గొంతు బిగించి హత్యచేసి సెల్ఫ్ డ్రైవింగ్ కారునుఅద్దెకు తీసుకుని శ్రీశైలం ప్రాజెక్టు సమీపం లో శవాన్ని పడేసి, అనుమానం రాకుండా వనపర్తి పట్టణ పోలీస్ స్టేషన్‌లోమిస్సింగ్ కేసునమోదు చేశారు.కానీ పోలీసుల దర్యాప్తు, టెక్నికల్ సాక్ష్యాలు, సిసిటివి ఆధారాలతో నిందితులు దొరికి పోయారు. నేరం ఎంత చాకచక్యంగా చేసినా నిజం బయట పడుతుందనే విషయం ప్రతి ఒక్కరు గుర్తుంచుకోవాలి.

నిందితుల వివరాలు..ఎ1 కేకుల నాగమణి, ఎ2 నందిమల్ల శ్రీకాంత్ నందిమల్ల గడ్డ, మెట్టుపల్లి వనపర్తి.ఈ కేసును ఛేదిం చడంలో కీలకపాత్ర పోషించిన వనపర్తి సీఐ, కృష్ణయ్య, వనపర్తి పట్టణ ఎస్సైలు హరిప్రసాద్, శశిధర్, చిన్నంబావి ఎస్సై జగన్, ఎస్పీ కార్యాలయం ఎస్సై రాము, పోలీసు కానిస్టేబుళ్లు నవీన్ గౌడ్, అభిషేక్‌లను ఎస్పీ ప్రత్యేకంగా అభినందించి నగదు రివార్డు లు అందజేశారు.ఈ సమావేశంలో వనపర్తి డిసిఆర్బి డిఎస్పి ఉమామహేశ్వరరావు, వనపర్తి డిఎస్పి వెంకటేశ్వరరావు, వనపర్తి సిఐ కృష్ణయ్య, వనపర్తి పట్టణ ఎస్సైలు, హరిప్రసాద్, శశిధర్, ఎస్పీ కార్యాలయం ఎస్సై రాము, పోలీస్ సిబ్బంది ఉన్నారు.



జలమయమైన రోడ్లు

# కందనూలు జలమయం



రోడ్లపై నీరు చేరడంతో ఇబ్బంది పడుతున్న ప్రజలు

## - అకాల వర్షంతో రైతులకు అపార పంట నష్టం

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, నవంబర్ 4 ప్రభాతవార్త:** నాగర్‌కర్నూల్ జిల్లాకేంద్రంతో పాటునాగర్‌కర్నూల్ మండల పరిధిలోని చుట్టు పక్కల గ్రామాల్లో మంగళవారం మధ్యాహ్నం అకాల వర్షం కురవడంతో ప్రధాన రహదారిపైఎక్కడి వాహనాలు అక్కడే వరద కారణంగా దాదాపు 3గంటల పాటు ఎక్కడి వాహనాలు అక్కడే నిలిచిపో యాయి.ఇది ఇలా ఉండగా ఆరుగాలం రైతులు కష్టపడి పండించిన వరి,పత్తి తదితర పంటలు విక్రయానికి సిద్ధంగా ఉండగా అకాల వర్షంకారణంగా వారి కష్టం నీటిపాలైందని రైతులుబోరున విలపిం చారు. ప్రభుత్వపరంగా రైతులను ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.



నీటిలో మునిగిపోయిన వాహనాలు



పత్తి చేను